**Telugu**

# *The Spoken Word*

*by*

*WILLIAM MARRION BRANHAM*

# నీవు కాన్సర్‌కు భయపడుచున్నావా ?

## DO YOU FEAR CANCER ?

పలుకబడిన మాటయే మూలవిత్తనం

# నీవు కాన్సర్‌కు భయపడుచున్నావా ?

## DO YOU FEAR CANCER ?

వైద్యులు దానికి చికిత్స చేయలేరు- అయితే ఏలాంటి బాధతోనున్న వారైనను, స్వస్థపరచునటువంటి ప్రభువు సన్నిధి నుండి పంపబడిన ఒక నిరుష్టమయిన మందుల జాబితాను సహోదరుడు. బ్రెన్‌హాంనకు దేవదూత యిచ్చియుండెను, దేవదూత మాటలను ఆలకించుడి.

జనులు నిన్ను విశ్వసించగలుగునట్లుగా చేసినట్లయితే, ఏదియూ నీ ముందు నిలబడలేదు, కాన్సర్ కూడా.

నేను మూడు సంవత్సరములుగా బ్రెన్‌హాం కూటములలో పాల్గొంటూ దేశమంతటా పర్యటించాను. సహోదరుడు బ్రెన్‌హాం యొక్క పరిచర్య ద్వారా అత్యంత తరచుగా కాన్సర్ అనే అపవాది ఓడించబడుట నేను గమనించాను. అనేకమంది కాన్సర్ పీడితులు సహోదరుడు బ్రెన్‌హాం పరిచర్య ద్వారా స్వస్థపరచబడుచున్నారు. మరి ఏదైనా రోగముతో బాధపడు చున్నవారికంటే ఎక్కువగా అనేక కాన్సర్ వ్యాధిగ్రస్తులు స్వస్థపరచ బడుచున్నారు. దీనిని బట్టి నేను చాలా సంతోషపడుచున్నాను. ఎందుకనగా కాన్సర్ వ్యాధి బహు ప్రబలముగా వ్యాపించుచున్నది మరియు ఇంకను వైద్యుల యొద్ద దానిని నయముచేయు నివారణోపాయము లేదు.

ప్రార్ధనావరుసలోనికి పిలువబడిన ప్రజలలో అనేకులు బలిష్టంగా, బాగుగా కనిపించుచున్నారు. ప్రార్ధనా కార్డు వారికి అవసరము లేదని ఒక వ్యక్తి చెప్పగలడు. ఇతరులు చక్రాల కుర్చీలలో లేక మంచముల మీద ఉన్నారు. వారి సంఖ్య పిలువబడలేదు. కాని వారు ప్రభువు దూత ముందర నిలబడియుండగా అది విఫలమవుట నేను ఎన్నడు చూడలేదు. ఒక నల్లటి మరణఛాయ ఆ వ్యక్తిని వెంబడిస్తుందని మరియు కాన్సర్‌వ్యాధి అతని జీవితమును కబళిస్తుందని బయలుపరచబడుచున్నది. త్వరలో చనిపోవుచున్న వారిపట్ల నిజముగా ప్రభువు ఉత్తముడైయుండి వారిని సంపూర్ణ విడుదలవైపు ఇష్టపూర్వకముగా నడిపించుచున్నాడు.

నా ప్రియమైన స్నేహితుడా, నీకు కాన్సర్ వ్యాధి ఉన్నట్లయితే లేక దానికి భయపడుచున్నట్లయితే దేవుడు-అనుగ్రహించిన స్వస్థత ఉన్నదని

గుర్తుంచుకొనుము.

దేని గురించయిన భయమే దానికి మనము బాధితులమగుటకు గల కారణము. అది రోగమైనా లేక మరేదయినా, దేవుని వాక్యము మనకు భయపడవద్దని, అలాటి సంగతులపై మన మనస్సును ఉంచవద్దని బోధించుచున్నది.

నేను ఇటీవల కాన్సర్ వ్యాధి గురించిన ఒక విశేష వ్యాసమును లైఫ్ పత్రికలో చదివాను. కాన్సర్ వ్యాధి కంటెను మరింత బాధాకరమైన గుండెజబ్బు మరియు కీళ్ళనొప్పుల కంటె ప్రజలు కాన్సర్ వ్యాధికి ఎంత ఎక్కువగా భయపడుచున్నారని వైద్యుడు చెప్పినాడు. కాన్సర్ వ్యాధి గురించిన భయము అమెరికా ప్రజలను ఎంతగా ముంచెత్తినది అంటే అనేకమంది ప్రజలు దానితో మొత్తబడినారు అని అని అభిప్రాయము. వారు అనేక విధములుగా వారి దేహములను గాయపరచుకొనునంతగా వారికి వారే చింతించుచున్నారు.

ఒక వైద్యుడు కాన్సర్ వ్యాధి వెనుక, భయమే వత్తిడి చేయుశక్తి అని నిశ్చయముగా చెప్పగలిగినయెడల, అప్పుడు క్రైస్తవులమైన మనము, భయపడకూడదని మనము ఎంత యెక్కువగా గ్రహించవలెను. ఆయన దయ, మరియు కనికరమును బట్టి ప్రభువుకు స్తోత్రములు. దేవుని యొక్క మంచి కార్యముల యెడల ఉన్న ప్రేమ మరియు నమ్మకముల యందు మన మనస్సులను విశ్రాంతి పొందనిద్దాము.

మీ కొరకైన దేవుని విడుదల ప్రణాళిక యొక్క విజయమును మీరు చూడటానికి సహాయపడునట్లుగా, హెరాల్డ్ ఆఫ్ ఫెయిత్ అను పత్రికలో ఉన్న చిత్రములను మరియు సాక్ష్యములను నేను మీతో పంచుకొను చున్నాను.

ఈ వ్యక్తులకు స్వేచ్ఛగా వ్రాయండి మరియు వారి స్వస్థత గురించి అడుగండి వారు సంతోషముగా మీకు వ్రాయుదురు. వారు చనిపోవుటకు కాదు గాని జీవించుటకు ఎన్ని సంవత్సరములు వారికి ఎలాగు అనుగ్రహించ బడినవో చూచిన, అది మీ హృదయములను ప్రోత్సాహపరచును. ఆయన సేవకుడైన సహోదరుడు బ్రెన్‌హాము ద్వారా ఆయన చేయుచున్న పని

నిమిత్తము దేవునికి స్తోత్రములు అర్పించుడి, ఈ రోగముతో ఎవరైనా బాధపడుచున్నారని నీకు తెలిసినప్పుడు వారికి సాక్ష్యమివ్వండి, దేవుడు ఇతరులకు చేసిన మరియు చేయుచున్న కార్యములను వారికి చెప్పండి.

నాలుగు సంత్సరముల క్రితము, సహోదరుడు. బ్రెన్‌హాం పరిశుద్ధాత్మ చేత నడిపించబడినవాడై, క్షయవ్యాధి చేత చనిపోవుచున్న విల్మా బాగీ కొరకు ప్రార్ధన చేయుటకు, పట్టణ ఆసుపత్రిలోనికి ప్రవేశించినాడు. మరణించుచున్న కణజాలమునకు జీవమును పునరుద్ధరించిన దేవుని శక్తి చేత స్వస్థపరచబడి విల్మా బాగీ జీవించుచున్నది. కాని విల్మాబాగీ పైన కురవబోవుచున్న దేవుని దీవెనలకు ఇది ప్రారంభము మాత్రమే.

ఆ తరువాత కొంతకాలమునకు, ఆమె భర్త పొట్టకాన్సర్ చేతి పీడితుడై అపాయకరమైన పరిస్థితిలో ఉన్నాడు. కొంతకాలము తరువాత ఆమె రొమ్ములోని నొప్పులు ఆమె ప్రక్కటెముకలమీదుగా, దేహమంతా వ్యాపించిన కాన్సర్ వ్యాధిని బయలుపరచినాయి. అవి నిస్సందేహముగా విల్మా బాగీకి బహు చీకటి గడియలు. కాని ఇంకను శత్రువు గట్టిగా కొట్టినాడు. ఆమె యొక్క ఆరు సంవత్సరముల కుమార్తె రోగగ్రస్తురాలై, కాలక్రమములో పరీక్ష నిమిత్తము తీసుకొని వెళ్ళవలసివచ్చినది. నీ కుమార్తెకు (రక్తములో తెల్లరక్తకణాలు ఎక్కువ అవుట) లుకేమియా వ్యాధి వచ్చినది. ఎక్కువ కాలము జీవించలేదని వైద్యుడు చెప్పినాడు.

ఒక తల్లి, ఒక తండ్రి మరియు ఒక కుమార్తె అందరు మానవ జాతి యొక్క ఈ క్రూరమైన హంతకుని చేత చిక్కుపడినారు.

రెండు సంవత్సరాల తరువాత సహోదరుడు, బ్రెన్‌హాం ఫినిక్స్‌కు వచ్చినాడు. విల్మాబాగీ బహు రోగగ్రస్తముగా ఉండి కూటమునకు హాజరయినది. ఆమె ప్రార్ధనాకార్డు పిలువబడినప్పుడు ఆమె ఆయన ముందు నిలిచినది. ఆ రాత్రి సహోదరుడు బ్రెన్‌హాం ఆమె వ్యాధి గురించి చెప్పినాడు. ఆమె కుమార్తె వ్యాధి గురించి, ఆమె భర్త యొక్క వ్యాధి గురించి చెప్పినాడు దేవుడు పరలోకమునుండి ఆయన దీవెనలను కుమ్మరించినాడు. మొత్తం ముగ్గురును స్వస్థపరచబడినారు.

కొంతకాలము క్రితం విల్మాబాగీ మరియు ఆమె కుమార్తెతో మాట్లాడు భాగ్యము నాకు కలిగినది. వారిరువును ఆరోగ్యముగా కనిపించినారు

మరియు ఆమె భర్త సంపూర్ణముగా స్వస్థపరచబడినాడని ఆమె నాతో చెప్పెను. ఆమెకు వ్రాయుము. ఆమె ఎలాగా దేవుని ప్రవక్త యొక్క ప్రార్ధనను అంగీకరించి స్వస్థపరచబడినదో మీకు సంతోషముగా చెప్పును. ఆమె చిరునామా **Mrs.Wilma Baghy, 1407 South 21 Pl.,Phoenix,Arizona.**

దీని వెంబడి హెటీ, వాల్డ్రాప్ 1701, తూర్పుగ్లెన్‌డేల్ అవెన్యూ, ఫినీక్స్, అరిజోనా యొక్క వృత్తాంతము. ఆమె దానిని నాకు చెప్పినప్పుడు అది నా హృదయమును విశ్వాసముతోను, ధైర్యముతోను నింపినది. నేను దానిని మీతో పంచుకోవాలని కోరుచున్నాను. మీరు దానిని చదువుచుండగా, ఇది మీ హృదయమునకు సమాధానమును, విజయము యొక్క సన్నిధిని తీసుకువచ్చును.

నేను మీకు మన ప్రభువు నామములో శుభాకాంక్షలు తెలియజేయు చున్నాను. నేను పదిసంవత్సరాల క్రితము పరిశుద్ధుడైన బ్రెన్‌హాము యొక్క కూటములో మంచము మీద పరుండి చనిపోవుచుండగా సంభవించిన నా స్వస్థత గురించి మీకు చెప్పుచున్నాను. కాన్సర్ చేత ఎవరైనా బాధపడు చున్నట్లయితే వారికి సహాయము చేయుటకే ఈ ప్రయత్నము.

నాకు ఇరవై సంవత్సరములుగా, తరచుగా, తొడభాగమున కుడిప్రక్కన నొప్పి వస్తూయుండేది. 1957 వ సంవత్సరంలో ఆహారము లేక నీరు కడుపులో ఉండలేని పరిస్థితులను అనుభవించుట ప్రారంభించినాను. ఆ తరువాత దీనికి వ్యతిరేకముగా, నేను నా ఆకలిని తృప్తిపరచలేక, సమయ మంతా తింటూనే యుండే సమయములు గడిపినాను.

ఒక రోజు నేను తక్కువ రుసుముతో 500 డాలర్లకే తల నుండి బొటనవ్రేలు వరకు ఫ్లూరోస్కోప్ (అగోచర కిరణదర్శక సాధనము) పరీక్షను పట్టణములో ఒక ఫలానా వైద్యుడు చేయుచున్నాడన్న ప్రకటనను స్థానిక వార్తాపత్రికలో చూచినాను. బహుశా నా వ్యాధి యొక్క స్వభావమును కనుగొనుటకు అది సహాయపడునని ఆయన యొద్దకు వెళ్ళమని నా భర్త నన్ను కోరినాడు. కావున నేను సోమవారమున వైద్యుని కార్యాలయమునకు ఫ్లూరోస్కోప్ (అగోచర కిరణదర్శక సాధనము) పరీక్షనిమిత్తము వెళ్ళినాను.

వైద్యుడు ఆయన కనుగొనిన దానితో సంతృప్తి చెందలేదు. మరుసటి ఉదయమున పెందలకడనే రమ్మని నా భర్తను కోరినాడు. మేము మరుసటి ఉదయమున పదిగంటలకు వచ్చినాము. నేను తీవ్రమైన పెద్దప్రేగులోని చర్మపువ్యాధితో బాధపడుచున్నానని వైద్యుడు మాకు చెప్పినాడు. ఆయన నా వ్యాధిని ఆరు చికిత్సలతో నయము చేయగలనని ఆయన తలంచినాడు. మేము అంగీకరించినాము. శరీర ఉష్ణోగ్రత కంటే కొంచెం ఎక్కువ ఉష్ణోగ్రత ఉన్న నీటిని ఒక గంట లేదా కొన్నిసార్లు అంతకంటే కొంచెం ఎక్కువ సమయము నా పెద్దప్రేగులోనికి పంపించుటయే వైద్య చికిత్సలు.

రెండవవారం చివరి భాగములో నేను బల్లమీద అపస్మారకస్థితిలో పడిపోయినాను. వైద్యుడు మరియు నర్సు నన్ను యథాస్థితికి తెచ్చినప్పుడు నేను "నాకు క్యాన్సర్ ఉన్నదా" అని అడిగినాను. వైద్యుడు "అవును, నీవు దురదృష్టవుంతురాలవు, సహాయము కొరకు రావటానికై నీవు ఎందుకు ఇంతకాలం ఆగావు?" అని అన్నాడు.

వైద్యుడు ఎప్పుడైతే దీనిని కనుగొనినాడో, ఆయన నన్ను మరొక ఎక్స్-రే తీసినాడు, నా కుడిప్రక్కన ఉన్న పై పెద్ద ప్రేగు దారాల వలె వ్రేలాడుతున్నట్లుగా అది చూపించినది. ఇంకొక వైద్యుడు వచ్చి నన్ను పరీక్షించినట్లుగా ఆయన నాకు విన్నవించినాడు కాని వారు వచ్చి నన్ను ఆసుపత్రికి తీసుకొని వెళతారని నేను భయపడి, నేను తిరస్కరించినాను. మరియు నేను వెళ్ళగోరుట లేదు అచ్చట పట్టణములో వైద్యులు ఉన్నారు, వారు శస్త్రచికిత్స చేసి నా క్రింది భాగములోని పొట్టను తొలగించగలరని కాని నేను ఇరవైరోజులలో చనిపోతానని అప్పుడు ఆయన నాకు చెప్పినారు, నేను చేయగలిగినది ఏమియు లేదు కాని ఇంటికి వెళ్ళి ఎదురుచూడటమే....

నేను క్షీణించిపోతున్నాను, క్షీణించుపోతున్నాను, రోజులు గడిచేకొద్దీ ఎక్కువయ్యే నొప్పిని ఉపశమింపచేయటానికి మందు బిళ్ళలు తీసుకొనవలసి వచ్చినది. కానీ ఓ, యేసుకు ధన్యవాదములు, ఆ అంధకారపు బాధాకరమైన దినాలలో నా కొరకు మరియు నాతో కలిసి ప్రార్థించిన పరిశుద్ధులకు ధన్యవాదములు. నేను చాలా హీనస్థితిలో ఉన్నప్పుడు, వారు ఎలాగు నా పక్షమున నిలిచినారు, మరియు ఎలాగు రాత్రుళ్ళు నాతో ఉండినారు.

నా గుండె బలమైన మత్తుమందు యొక్క ప్రభావములకు ప్రతిస్పందించుట ప్రారంభించేంతవరకు, వైద్యుడు బాధా నివారిణి మందు బిళ్ళలను పెంచినాడు. అప్పుడు విషపూరిత పదార్ధము యొక్క బరువైన బరువు క్రింద బ్రతులకుటకు అప్పుడు గుండెకు సంబంధించిన మందులను తీసుకొనవలసివచ్చెను.

ఒక ఆదివారము సాయంత్రము ప్రభువునందున్న ఒక సహోదరి మా చిన్న ఇంటికి వచ్చినది. ఆమె నన్ను అమ్మా అని పిలిచినది, వారందరు నన్ను సంఘములో అలాగే పిలుచుదురు. సహో.బ్రెన్‌హాం పట్టణమునకు వచ్చుచున్నారనిన వార్త ఆమె నాకు తెచ్చినది. దేవుడు ఆయనకు అనుగ్రహించిన స్వస్థతావరము గురించి, ఆయన రోగులకు ఏలాగు ప్రార్థించి నారు అను దాని గురించి ఆమె నాకు చెప్పినది. ఆమె “అమ్మా, ఆయన ఫీనెక్స్ పట్టణమునకు వచ్చుచున్నారు. మరియు మీరు స్వస్థపరచబడ బోవుచున్నారని నాకు తెలియును” అని అనెను. దయచేసి ఇంకొక పదకొండు రోజులు, ఆయన ఇచ్చుటకు వచ్చువరకు పట్టు విడువకుండా యుండుడి, ఇవి నా స్నేహితురాలి యొక్క ప్రాధేయపూర్వకమైన మాటలు. తదుపరి జరిగే భయంకరమైన దాడి ప్రాణాంతకమైనదిగా యుండును అని, దాని కొరకు సిద్ధపడియుండమని వైద్యుడు నా భర్తకు చెప్పినాడు. నేను దానిని ఎరిగియున్నాను.

పదకొండు సుదీర్ఘ దినముల తరువాత, సహోదరుడు బ్రెన్‌హాం తన కూటములను సహోదరుడు అవుట్ లా యొక్క ఆలయములో ప్రారంభిం నారు. మొదటికూటము 1947వ సంవత్సరము, మార్చి 2న జరిగినది. మరియు ఆ చిన్న ఆలయము నిండిపోయినది కనుక వారు కూటమును ఒక పెద్ద స్థలములో నిర్వహించవలసి వచ్చినది. నేను కూటమునకు ఆదివారం రాత్రి వెళ్ళినాను. కాని అచ్చట ప్రార్థనచేయించుకోవటానికి నాకంటే ముందు అనేకమంది ఉన్నారు కావున నేను పిలువబడలేదు. మరుసటి రాత్రి అలాగే జరిగినది కాని మంగళవారం ఉదయము పదిగంటలకు రోగుల కొరకు ప్రార్థిస్తానని సహోదరుడు బ్రెన్‌హాము చెప్పినారు.

నేను మంగళవారం ఉదయము, పెందలకడనే వంటగదిలో కొన్ని వస్తువులను దూరముగా పెట్టుచున్నాను. మరియు ఒక స్వరము "నీ జీవితము కొరకు పరిగెత్తుము" అని నాతో చెప్పెను. మాతో ఆ రాత్రి గడిపిన ఒక సహోదరిని నేను పిలిచాను. "మనము త్వరపడవలెను" అని నేను చెప్పాను. మేము ఆలయమునకు పరిగెత్తుట ప్రారంభించినాము. నా పరిస్థితిలో నేను దూరము పరిగెత్తగలగలేను. మరియు యేసయ్యకు ఇది తెలుసు. మేము పెరటిస్థలమును విడిచిపెట్టుచుండగా, ప్రభువునందున్న మరొక సహోదరుడు మరియు సహోదరి వారి కారును నడుపుకొంటూ వచ్చి మమ్ములను ఎక్కించుకొని, ఆలయమునకు మమ్ములను బహు వేగముగా తీసుకొనివచ్చినారు.

మేము ఆలయములోనికి 8.30 గంటల సమయములో ప్రవేశించినాము. సహోదరుడు అవుట్ లా నన్ను పలుకరించినారు "సహోదరి వాల్‌డ్రాప్, ముందుకు వెళ్ళండి, ఈ ఉదయమున మీరే మొదటి ప్రార్థన చేయించుకొనవలెనని నేను మిమ్ములను కోరుచున్నాను" అని ఆయన అన్నారు. మరియొక మాట మాట్లాడకుండా, నేను ముందుకు త్వరపడి వెళ్ళినాను. అచ్చట కూర్చొనియుండగా, ఒక పరిచారకుడు నా యొద్దకు వచ్చి నేను అంధురాలినేమోనని అడిగినాడు.. నేను అంధురాలిని కాదు అని నేను జవాబు ఇచ్చాను, అప్పుడు అతను అతనిని క్షమించమని కోరినాడు. కాని నేను నాలుగు వరుసల వెనుకకు వెళ్ళవలసివచ్చినది ఎందుకనగా ముందు వరుసలోని కుర్చీలు గ్రుడ్డివారికి మాత్రమే. అతను మాట్లాడుచుండగా, నా కడుపులో కాన్సర్ దొర్లుచున్న అనుభూతిని నేను అనుభవించగలిగాను.

పరిచారకుడు వెళ్ళిపోవుచుండగా, నేను ఆలయములోని కుర్చీల వరుసల మధ్య దారిలో కదులుటకు ప్రయత్నించినాను, కాని కదలలేక పోయాను. అతను వెనుకకు వచ్చినాడు. నేను కష్టంగా ఊపిరి తీయుట కనుగొనినాడు. "నన్ను వెనుక గదియొద్దకు తీసుకొనివెళ్ళండి" అని నేను అన్నాను. అతను "సహోదరీ, నన్ను క్షమించండి, నేను తీసుకొని వెళ్ళలేను" అని అన్నాడు. "వెళ్ళి, సహోదరుడు అవుట్‌లాని తీసుకొని రండి" అని

నేను మెల్లగా చెప్పాను. నేను అతనిని ప్రక్కకు త్రోసివేసాను. సహోదరుడు అవుట్‌లా మరియు ఇతర సహోదరులు నా యొద్దకు వచ్చినారు. "వాల్‌డ్రాప్ సహోదరీ, మీరు కొద్దిగా నరముల ఉద్రిక్తతతో ఉన్నారు. మేము మీ కొరకు ప్రార్థన చేస్తాము" అని అన్నారు. నాతో వచ్చిన సహోదరి మాట్లాడి "ఇది నరాల ఉద్రిక్తత కాదు, కాని మరణము" అని పలికినది. అప్పుడే హూపర్ సహోదరుడు, మెక్‌డానియల్ సహోదరి వచ్చారు, అవుట్‌లా సహోదరునికి అది చాలా తీవ్రమైనదని చెప్పినారు. బ్రెన్‌హాం సహోదరుడు అచ్చట ఉన్నట్లయితే, వారు ఆయనను త్వరితముగా తీసుకొనివచ్చుట మంచిది. అవుట్‌లా సహోదరుడు ఎవరో ఒకరిని మంచము తీసుకొనివచ్చుటకై పిలిచినాడు. ఎవరో ఒకరు బ్రెన్‌హాము సహోదరుని కొరకు వెనుక గది యొద్దకు పరుగెత్తినారు. ఏమి జరుగుచున్నదో నేను వినినాను కాని నేను మాట్లాడలేకపోవుచున్నాను. మరియు అది చీకటిగా మరింత చీకటిగా మారుచున్నది. బ్రెన్‌హాం సహోదరుడు లోపలికి త్వరితముగా వచ్చి, మైక్రోఫోన్ దగ్గరికి వెళ్ళినారు. ఒక సహోదరి కాన్సర్ వ్యాధితో చనిపోవు చున్నది ప్రతి ఒక్కరు భయభక్తులతో ఉండమని చెప్పినారు. అప్పుడు బ్రెన్‌హాము సహోదరుడు నా వైపుకు తిరిగినారు. "సహోదరీ, నన్ను చూడండి అని అనినారు. ఆయన మాటలు నాకు గుసగుస మాటలుగా ఉన్నాయి కాని ఆయన మంద చీకటి ఎత్తబడేంతవరకు వాటిని చెపుతూనే యున్నారు. అప్పుడు ఆయన, దేవదూత ఆయన యొద్దకు వచ్చినదని నేను నమ్మినానా లేదా అని ఆయన నన్ను అడిగినారు. నేను మాట్లాడలేక పోయినాను కాని నేను ఆయనను నమ్మి నాను అన్న అనుభూతి ఆయనకు కలిగినది. అప్పుడు ఆయన "ప్రభువునకు ధన్యవాదములు, సహోదరీ, నీ విశ్వాసము నిన్ను రక్షించినది" అని అన్నారు.

మొదటిసారి ఆయన ప్రార్థించినప్పుడు, నాకు ఏ అనుభూతి కలుగలేదు, అప్పుడు ఆయన మరలా ప్రార్థించినారు. ఆయన ఆలాగు చేయుచుండగా, ఒక వెచ్చటి అనుభూతి నా మీదుగా జారుకుంటూ వెళ్ళినది, నా తల నుండి ప్రారంభమయి లోపలికి, బయటకు జారినది. మరియు అది అలాగు చేసినప్పుడు, ప్రతి నొప్పి నా దేహమును విడిచిపెట్టినది.

నేను మంచం మీద నుండి లేచినాను. కాన్సర్ వ్యాధి నా దేహము విడిచి పెట్టినందున 72 గంటలపాటు నేను అస్వస్థతగా ఉంటానని, బాధపడతానని బ్రెన్‌హామ్ సహోదరుడు నాకు చెప్పినారు. అది చనిపోయినది, ప్రతివేరు చనిపోయినది అని ఆయన అన్నారు. వైద్యుడు సలహా ఇచ్చిన విధముగా నేను ద్రవాహారమునే తీసుకొనవలసినదని కూడా ఆయన నాతో చెప్పినారు. మరియు ఎప్పుడు ఘన ఆహారము తీసుకొనవలెనో యేసు నాకు తెలియ జేస్తాడు. ఘనాహారము కొద్దిగా తీసుకొనిన, అది నన్ను చంపును అని ఆయన అన్నారు.

కన్నీళ్ళతో గడ్డ కట్టేంతవరకు నేను బాధతో 72 గంటలపాటు బాధపడినాను. నిద్రపోతున్న నా భర్తను పిలుచుటకు ప్రయత్నించేదానిని కాని బాధ ఎంతో తీవ్రముగా ఉండి, నేను మాట్లాడలేక పోయేదాన్ని. కావున బాధను తట్టుకొనే శక్తి నిమిత్తము నా కొరకు ప్రార్థించమని నేను ఆయన దగ్గరకు ప్రాకుకుంటూ వెళ్ళేదాన్ని. అప్పుడు బాధకొన్ని గంటలు మాత్రమే ఉండేది మరియు నేను విశ్రాంతి తీసుకొనగలిగేదాన్ని. ఇది నాలుగు లేక ఆరువారాల పాటు కొనసాగినది కాని బాధ ఎల్లవేళలా తగ్గిపోతున్నది.

చివరకు నేను వైద్యుని సంప్రదించి, ఆయన నా పొట్టను ఎక్స్-రే తీయమని కోరగా, ఆయన తీస్తానని అన్నారు. నా పెద్దప్రేగు మరియు ప్రతిదీయూ అవి ఎలాగు ఉండవలెనో, అలాంటి పరిపూర్ణస్థితిలో ఉన్నాయని ఎక్స్-రే చూపినది. సమస్త విషయమును బట్టి పెరిగిపోయిన, నా గుండె సాధారణ స్థితిలో ఉన్నది. మరియు నా బొటనవ్రేలు అంత పెద్దదిగా ఉన్న కాలేయములోని రాళ్ళు పోయినవి.

ఆ రాత్రి, రాత్రి భోజనముగా నేను చిక్కుళ్ళు, ఉల్లిపాయలు, పచ్చళ్ళు, వేయించిన దున్నమాంసం, మరియు ఆపిల్ హల్వా భుజించినాను. మరుసటి దినము నేను ఎక్స్-రేలను చూడవలెను, కాని నేను తినగలగనని యేసు చెప్పెను మరియు నేను నిజముగా చేసినాను. ఇదంతా పది సంవత్సరాల క్రితము, మరియు ఈ రోజు ప్రతిదియు సంపూర్ణముగా స్వస్థపరచబడినది.

నీకు కాన్సర్ ఉన్నట్లయితే, మరియు నీవు ప్రార్థన చేయించు కొన్నట్లయితే, నొప్పి ఇంకనూ ఉన్నదా, నీ స్వస్థత కొరకు ప్రభువును

స్తుతిస్తూనే యుండుము. సాతాను నీ స్వస్థతను దొంగిలించుటకు ప్రయత్ని స్తాడు, కాని యేసును స్తుతిస్తూనే యుండి, పైకి చూడుము.

బ్రెన్‌హామ సహోదరుడు నా కొరకు ప్రార్థించినప్పటి నుండి నేను ఎన్నడును పడకకు పరిమితము కాలేదు మరియు ఒక్క కూటమునకు కూడా హాజరవకుండా ఉండలేదు.

నా స్వస్థత సమయములో, నా ఆరుసంవత్సరాల మనవడికి కూడా ప్రార్థన చేయబడినది, మరియు అతని గొంతులో ఉన్న కణితి నుండి అతను స్వస్థపరచబడినాడు. ఈ రోజు మర్విన్‌కు 16 సంవత్సరాల వయస్సు మరియు సంపూర్ణముగా స్వస్థపరచబడినాడు.

నీవు నీ స్వస్థత నిమిత్తమై దేవునిని నమ్ముచున్నట్లయితే నాకు వ్రాయమని నిన్ను ఆహ్వానించుచున్నాను. నేను చేయగలిగిన ఏ విధానములో నయినా, నేను నిన్ను సంతోషముగా ప్రోత్సహించుదును.

దీని తరువాత వచ్చుచున్నది మిచిగాన్, హెసెల్ ప్రాంతపు పరిశుద్ధురైన లారా వాకర్ యొక్క సాక్ష్యము.

ఆరు సంవత్సరాల క్రితము నేను ప్రేవుల కాన్సర్ వ్యాధితో మరణించు చున్నాను. ప్రేవులకు ఎలాంటి స్పర్శ జ్ఞానము లేకుండా జీవము లేనివిగా అగుపించినాయి. కొన్నిసార్లు పొట్ట యొక్క క్రింది భాగము కూడా లోపల, బయట రాయివలె ఉన్నట్లుగా, చల్లగా ఉన్నట్లుగా అనుభూతి కలిగేది. లోపలకు సబ్బు నీళ్ళను పంపించుట ద్వారా మాత్రమే దానిని తొలగించుటకు చేసే ఏకైక మార్గము. పొట్ట ఉబ్బుట, మరియు బాధ చాలా తీవ్రముగా ఉండేది కావున ఉపశమనానికై అనేకసార్లు ప్రేవులలోనికి సబ్బు నీళ్ళను పంపించవలసివచ్చేది.

1951, ఆగష్టులో బ్రెన్‌హామ సహోదరుడు ఈరి, పెన్సిల్వేనియా ప్రాంతంలో కూటమును నిర్వహించినారు. ప్రభువు నాతో మాట్లాడి “నీవు ఆ కూటమునకు వెళ్ళుము, నేను నిన్ను స్వస్థపరచెదను” అని చెప్పినాడు. మేము ఆ సమయములో కొన్ని వందలమైళ్ళ దూరములో ఉన్న పోర్ట్‌హురాన్ మెచీగాన్ ప్రాంతములో మేము నివసించినాము. నాకైతే వెళ్ళుట ఇంచుమించుగా అసాధ్యమని తోచినది, కాని ప్రభువు ఒక మార్గమును మరియు వెళ్ళుటకు బలమును సమకూర్చినాడు.

ఈ సమయములో బ్రెన్‌హామ్ సహోదరుడు ఆయన చేతిలోని సూచనను ఉపయోగించుచున్నారు. నాకు కేన్సర్ ఉన్నదని ఆయన నాతో చెప్పినారు. అప్పుడు నా కొరకు ప్రార్థించినారు. అప్పుడు ఆయన నా వైపు తిరిగి “కుమారీ నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచినది” అని అన్నార. ఆ సమయములో నేను ఏ ప్రత్యేకమైన మార్పును అనుభవించలేదు. కాని ఒక గంట తరువాత నా లోపల ఏదో వెళ్ళిపోవుచున్నట్లుగా పడిపోవుచున్నట్లు గా నేను అనుభూతి చెందినాను. ఆ దినము నుండి ఈ దినము వరకు నేను సంపూర్ణముగా సాధారణ స్థితిలో ఉన్నాను. నా అద్భుతకరమైన ప్రభువు మరియు రక్షకుడు అయిన, యేసుక్రీస్తుకు స్తోత్రములు కలుగును గాక.

నా స్వస్థతకు సంబంధించిన, అనేక ప్రస్తావనలు మీకు ఇవ్వబడగలవు.

## అది నీవుగా ఉండగలవు

నీవు ఎన్నడైనా ఒక దేవుని సేవకునిగా నిన్ను నీవు తలంచుకొన్నావా- లేక ఒక పెద్దగా ఉండుటకు ఆశించినావా మరియు రోగులపై చేతులు ఉంచాలని అనుకొనినావా లేక ప్రభువు వాక్యమును బోధించవలెనన్న మాట నీ హృదయములో కలిగియుండినావా? బహుశా ఈ రోజు నీవు సేవించు చున్న ప్రభువుకు ఏదో ఒకటి చేయవలెనని నీవు ఆశించుచున్నావు. నీవు దేశములకు సువార్తను మోసుకొని పోలేకపోవచ్చు లేక దాస్యములో ఉన్న ప్రజలను విడిపించే విశ్వాససహితమైన ప్రార్థన నీవు కలిగి లేకపోవచ్చు. నీవు వరము కలిగిన వ్యక్తిగా లేకపోవచ్చు లేక స్వస్థత, అద్భుతకార్యములు లేక ప్రవచనము వంటి ఒక ఆత్మ సంబంధమైన వరమును ఎన్నడు ప్రత్యక్ష పరచలేకపోవచ్చు. కాని నీవు చేయగలిగినది ఒకటి ఉన్నది. మరియు దేవుడు దానిని చేయమని నిన్ను కోరినాడు. బహుశా నీవు దానిని ఉపేక్షించి నావు. కాని ఇచ్చట దేవుని వాక్యములో మీలో ప్రతి ఒక్కరికి ఒక ఆజ్ఞ ఉన్నది.

తప్పిపోయిన ఒక ఆత్మకు ఎవరైతే ఒక కృపాదూతగా ఉండగలరో అతనిగా నీవు ఉండగలవు. సంతోష సమాచారము యొక్క వార్తను ఎవరైతే తీసుకొని వస్తారో, వానిగా నీవు ఉండగలవు. ఏ గ్రంథము నమోదు చేయలేని

అత్యంత గొప్ప ఆశీర్వాదముగా ఉన్న ఒక ప్రాముఖ్యమైన వ్యక్తిగా నీవు మరొక వ్యక్తి జీవితములో ఉండగలవు.

తరువాత కొద్ది క్షణాలలో అలాంటి ఒక వ్యక్తి- ఒక కృపాదూత గురించిన ఒక నిజమైన కథను మీకు చెపుతాను. నీవు ఈ వ్యక్తియై ఉండగలవు....నీ జీవితములో అత్యంత ప్రాముఖ్యమైన భూమిక...ఆయన యొక్క సాక్షియై ఉండి మంచి వార్తలను చెప్పుట.

మన వృత్తాంతము శ్రీమతి ఎకెన్‌బర్గ్‌తో ప్రారంభమవును. ఆమె తన భర్తకు వీడ్కోలుపలికి, బస్సు ఎక్కినది. ఆమె భర్త ఈ ప్రయాణములో ఆమె వెంబడి వెళ్ళలేదు ఎందుకనగా అతను తన పనిచేయు సమయమును కేటాయించుటకు అది ఎక్కువ సమయము, కనుక వారు ఖర్చుపెట్టలేని అదనపు ఖర్చు అది. శ్రీ మరియు శ్రీమతి ఎకెన్‌బర్గ్ 50 సంవత్సరాల వయస్సు కలిగిన జంట. వారికి ఒక చక్కని చిన్న ఇల్లు ఉన్నది, వారి జీతమునకు తగ్గట్టుగా వారు సామాన్య జీతమును గడుపుచున్నారు. కాని వారు ప్రేమపూర్వకమైన జీవితమును కలిసి జీవించినారు. సంవత్సరాలపాటు అనేక కార్యములను కలిసి ఆనందించినారు. అలాగు ఆనందించుటకు పనిచేసుకోవలసిన సామాన్యజనులు వారు. జీవితము తరుచుగా కష్టముగా ఉండేది, కొన్నిసార్లు కొద్దిగా తేలికగా ఉండేది.

ఇప్పుడు బస్ ఆమెనును ఆమెకు తెలియని మరియు ఊహించని గమ్యస్థానమును తీసుకొని వెళ్ళుచున్నది. అది ఆమె మొదటిగా జబ్బు పడిన తరువాత కొద్దికాలము. ఆమెకు శాన్‌ఫ్రాన్సిస్కో స్టాన్‌ఫోర్ట్ విశ్వవిద్యాలయము నందు వైద్యచికిత్స చేయబడినది. 1955 జూన్‌లో ఇచ్చట ఆమె ప్రయోగాత్మకమైన రోగి అయినది. వారు ఇతర వైద్య ఖర్చులను లేక వైద్యులను భరించలేక శ్రీమతి మరియు శ్రీ ఎకెన్ బర్గ్ ఈ విశ్వవిద్యాలయమునకు ఎన్నుకొనినారు. ఇచ్చట బీదవారికి వైద్యచికిత్సలన్ని ఉచితము. అత్యంత నైపుణ్యము కలిగిన వైద్యులు ఆమెకు సేవలందిస్తారు. ఆమె ప్రయోగ పూర్వకమైన రోగిగా నమోదు చేయబడినది. దీని అర్ధమేమిటి అంటే వారు నేర్చుకొనుచుండగా నీవు బాగవుదువు. నీవు బాగవకపోతే...మంచిది...కొద్ది ఖర్చులతో ఇది అత్యుత్తమ ఎంపిక-వారి ఏకైక ఆశ.

వైద్య చికిత్స కొరకై వెళ్ళుటకు ఇది ఆమె యొక్క మూడవ ప్రయత్నము. ఈమె విషయములో ఏ శస్త్ర చికిత్స చేయుటలేదు ఎందుకనగా ఆమె దేహములోని ఇతర అవయవములలో, కాలేయములో క్యాన్సర్ బహు లోతుగా వ్రేళ్ళూనుకొన్నది అని వైద్యులు ఆమెకు చెప్పినారు. ఇంతకుమునుపు వైద్యులు ఆమె దేహమును కోయవలెనని కోరినప్పుడు, ఆమె ఎలాగోలా వద్దు అని చెప్పినది. ఆమె దానిని కోరుకొనలేదు. కొత్త సంవత్సరములో మొదటి కొద్ది దినములు గడచిన తరువాత, జనవరిలో ఆమె వైద్యుని సంప్రదించవలసిన సమయము. శ్రీమతి ఎకెన్‌బర్గ్ స్పష్టమైన కారణము లేకుండా వైద్యుని సంప్రదించవలసిన సమయమును రద్దుచేసుకొనినది. ఆమె మూడవసారి వైద్యుని సంప్రదించవలసిన సమయములో ఆయనను సంప్రదించుటకు బయలుదేరినది. ఎందుకనగా క్యాన్సర్‌వ్యాధి బహు వేగముగా పెరుగుటను, ఆమె దేహములోని నొప్పిని ఆమె గ్రహించినది. అవి ఆమెకు మరో ప్రత్యామ్నాయము లేకుండా చేసినాయి.

ఆమె ఆ అపాయింట్‌మెంట్ కొరకై ఆమెతో పాటు ఒక రాత్రి ఉండుటకు కావలసిన సామాగ్రిని ఉంచుకొనుటకు ఒక సంచిని తీసుకొని వెళ్ళినది. ఆమె దానిని శాన్‌ఫ్రాన్సిస్కో బస్ డిపోకు వెళ్ళుచున్నప్పుడు సరి చూసుకొన్నది. ఆమె ఆ చిన్న పర్సులో తన టికెట్ మరియు కొద్దిగా చిల్లర కలిగియున్నది. ప్రయాణము నేరుగా బస్ డిపోకు అక్కడనుండి విశ్వవిద్యాలయమునకు వెళ్ళటమే, కావున ఆమెకు కొద్దిగానే డబ్బు అవసరమని ఆమె తన భర్తకు చెప్పినది. ఆమె ఆసుపత్రి నుండి బయటకు వచ్చినప్పుడల్లా, ఆమె భర్త ఆమెను కుటుంబ వాహనములో ఆసుపత్రి యొద్ద నుండి తీసుకొని వెళ్ళును. అది అక్టోబరు 18, రేపటి దినమున వైద్యులు ప్రయోగమును ప్రారంభిస్తారు. ఆమె చనిపోతే, వారు ఏమి చేస్తారు మరియు కుటుంబము ఏమి చేస్తున్నది అన్న విషయము ఆమె మనసులో కదలాడినది. ఆమె తలంపులు తరచుగా మనస్సులో ప్రయాణించినవి. ఆమె దేవుని గురించి కూడా తలంచినది. కాని ఆమె ఒక ఆత్మ సంబంధమైన వ్యక్తి కాదు, తిరిగి-జన్మించిన వ్యక్తి కూడా కాదు. ఈ తలంపులు బాగా లోతుగా చొచ్చుకొని పోలేదు. కాని క్రైస్తవ నడిపింపు కొరకు ఆమె తన చిన్న పుస్తకమును

తనతో తీసుకొని వెళ్ళవలెనని నిర్ణయించుకొనినది భవిష్యత్తును గురించిన ఆమె తలంపులు ఎప్పుడైతే ఆమెను బాగా ఒత్తిడిచేయునో, ఆమె దీనిని యథాలాపముగా చదువును.

అక్టోబరు, 19న ఉదయమున పెందలకడనే బస్ శానిఫ్రాన్సిస్కో ప్రాంతమునకు వెళ్ళుటకు ముందు బస్‌లను ఆపు ప్రదేశములో 10 నిమిషముల పాటు ఆగుటకై కాలిఫోర్నియా రాష్ట్రములోని ఓక్‌లాండ్ ప్రాంతమున ఆగినది. బస్ ఆగినది కావున ప్రయాణికులందరూ దిగినారు. కాని శ్రీమతి ఎకెన్‌బర్గ్ ప్రయాణము వలన అలసిపోయినందున తన సీటులో కూర్చొనియున్నది. ఆమె త్వరలోనే శాన్‌ఫ్రాన్స్‌స్కోకు వెళ్ళుతున్నది. తను అక్కడ దిగుతానని ఆమెకు తెలియును. అచ్చట కూర్చొని యుండగా, శ్రీమతి ఎకెన్‌బర్గ్ ఒక స్వరము తనతో "వీధిలోనికి వెళ్ళినడువుము" అని చెప్పుట వినినది, బలముగా నొక్కి చెప్పుట వలన, ఆమె వెంటనే లోబడినది. లక్ష్యము లేకుండా నడుచుచుండగా, ఆమె మరలా ఆ స్వరము "14వ వీధి యొద్ద ఆగుము" అని చెప్పుట వినినది, 14వ వీధి యొద్ద ఆమె బలము తగ్గిపోయినది కావున అచ్చట ఆగినది కావున వీధికి అవతల ఉన్న ఒక కాఫీ షాపును గమనించునంత సమయము ఆమె అచ్చట ఆగినది. ఫోస్టర్ యొక్క కాఫీ షాపులోనికి వెళ్ళి ఒక కప్పు కాఫీ ఆమె త్రాగినది. కొద్ది నిమిషముల తరువాత వీధిలో మరలా నడుచుట ప్రారంభించినది. కొద్ది దూరము నడువగానే, ఆమె మరలా వెంటనే అలసిపోయినది. విశ్రాంతిని తీసుకొనుటకు భవనమునకు ఒక ప్రక్కన ఆమె ఆనుకొనినది. అప్పుడు ఆమె కళ్ళు స్థానిక బస్ కొరకు ఎదురుచూస్తు బల్లమీద కూర్చొనియున్న ఒక స్త్రీ మీద పడినవి. ఆమె కొద్దిసేపు ఆగి, కూర్చొనుటకు బల్లయొద్దకు వెళ్ళవలెనని నిర్ణయించుకొనినది. ఆమె కూర్చొనియుండగా, ఆమె ప్రక్కన ఉన్న మహిళ ఒక పుస్తకమును చదువుచున్నదని ఆమె గమనించినది. ఆదరణ పొందునిమిత్తము తన చిన్న యూనిటీ పుస్తకమును ఆమె కూడా చదువగలదన్న తలంపు ఆమెకు వచ్చినది. మన దృశ్యము సులువుగా పొరపాటు కలుగజేసేంత సామాన్యమైనది. ఇద్దరు మహిళలు బస్సుకొరకు వేచియుండునప్పుడు కూర్చొనే బల్లమీద కూర్చొని పుస్తకాలను చదువు చున్నారు. వారు పూర్తిగా అపరిచితులు - కాని ఎక్కువ సమయము కాదు.

ఎవరైతే శుభవార్త కలిగియున్నారో, ఆ కృపాదూత యొద్దకు దేవుడు శ్రీమతి ఎకెన్‌బర్గ్‌ను నడిపించినాడు. ఆయన ఆమెను బస్‌డిపో నుండి నడిపించినాడు, ఆమె పట్ల శ్రద్ధవహించుటకు సువార్త యొక్క శుభవార్త, మంచివార్తను ఆమెకు తీసుకొని వచ్చుటకు ఆయన ఎన్నుకొనిన మరొక మహిళ ప్రక్కన ఆయన ఆమెను కూర్చొండబెట్టెను. కొద్ది సమయములోనే వారు సంభాషణను ప్రారంభించినారు. వారు కొన్ని మాటలు మాట్లాడుకొని నారు, వెంటనే శ్రీమతి ఎకెన్‌బర్గ్, తన గమ్యస్థానమును గురించి, జబ్బును గురించి తనకు బొత్తిగా తెలియని ఒక కొత్త వ్యక్తికి స్వయముగా చెప్పుకొనుట ను కనుగొనినది. ఆ స్త్రీ నేను చదువుచున్న ఈ పుస్తకమును చూడండి. దేవుని నుండి పంపబడిన ఒక మనిషి, ఈ వ్యక్తి ఇచ్చట ఓక్‌లాండ్‌లో ఉన్నారు, ఈ రాత్రి ఆయన కూటములను ప్రారంభించనున్నారు. ఆయన నీ కొరకు ప్రార్థిస్తారు. అనేకమంది క్యాన్సర్ వ్యాధి నుండి స్వస్థపరచబడినారు అని చెప్పినది.

ఏమి ఆలోచించవలెనో తెలియక శ్రీమతి. ఎక్‌న్‌బర్గ్ ఆ స్త్రీ వైపు వింతగా ఒక క్షణము చూచినది. ఈ రోజు స్వస్థపరచుచున్న దేవుని గురించి, లేక అలాంటి కార్యములు జరుగుట గురించి ఆమె ఎన్నడూ తలంచలేదు ఆమె కొత్త స్నేహితురాలు బాధపడుచున్న మానవజాతి పైన ఈనాటి స్వస్థత మరియు దేవుని దయను గురించిన పులకింపజేసే అనేక వృత్తాంత ములతో ఆమె యొక్క తలంపులకు అంతరాయము కలుగజేసినది. శ్రీమతి ఎకెన్‌బర్గ్ అలాటి ప్రేరణను కలుగజేయు మాటలను ఎన్నడును వినలేదు. అవి ఆమె హృదయమునకు శాంతిని కలుగజేసినవి. అలాంటి గొప్ప కార్యములు, మరియు అద్భుత కార్యములను, ఎవరునూ ఈలాగు మాట్లాడుట ఆమె అంతకు ముందెన్నడు వినియుండలేదు.

విశ్రాంతిని తీసుకొనుటకు నా గదికి రండి, ఈ సాయంత్రము నేను మిమ్ములను కూటమునకు తీసుకొని వెళతాను, వీధికి అవతల నాకు ఒక గది ఉన్నది అని అనుచూ ఆమె నేరుగా ఇచ్చిన ఆహ్వానముచే మరలా ఆమె తలంపులకు అంతరాయము కలిగినది. శ్రీమతి ఎక్‌న్‌బర్గ్ మరియు ఆ మహిళ వీధిని దాటి హోటల్‌లోనికి ప్రవేశించినారు. శ్రీమతి ఎకెన్‌బర్గ్‌ను

ఆ స్త్రీ తన యొక్క గదిని దాటి హాలుకు అవతల నున్న గది యొద్దకు తీసుకొని వచ్చినది. గదిని తీసుకొనిన తరువాత వారు స్థిరపడినారు. శ్రీమతి ఎకెన్‌బర్గ్ కొద్దిసేపు విశ్రాంతిని తీసుకుందామని నిర్ణయించుకొనినది కావున ఆమె పరుండుటకు తన గదికి వెళ్ళినది. ఆ స్త్రీ తనకు ఏమి చెప్పియున్నదో దానిగురించి ఆమె ఆలోచించుట ప్రారంభించినది ఆమె జీవితములో మొట్టమొదటి సారిగా శ్రీమతి. ఎకెన్‌బర్గ్ ప్రార్ధన ఆత్మలోనికి ప్రవేశించినది. ముందెన్నడూ నూ ఎరుగని సమాధానము తన హృదయమునకు నింపునంతవరకు ఆమె ప్రార్ధించినది, ప్రార్ధించినది. ఆమె తన యొక్క కొత్తగా కనుగొనిన స్నేహితు రాలి యొక్క సహవాసములోను మరియు ప్రార్ధనలోను, కన్నీళ్ళతోను ఆ మధ్యాహ్నమును గడిపినది.

కూటమునకు బయలుదేరు సమయము ఐనప్పుడు, ఆమె స్నేహితురాలు ఆమెను ఓక్‌లాండ్ పొలిమేరలలో ఉన్న సివిక్ ఆడిటోరియం వద్ద ఉన్న కూటము జరుగు ప్రదేశమునకు తీసుకొనివచ్చినది. వచ్చిన తరువాత, ఆమె స్నేహితురాలు కుర్చీ దొరుకుటకు ఆమెకు సహాయం చేసినది ఆ మహిళ మృదువైన ఆసక్తితో ఆమె పట్ల శ్రద్ధవహించినది. కొద్ది క్షణాల లోపునే, బిల్లీ పాల్ బ్రెన్‌హామ ఆమె ప్రార్ధనాకార్డు కావలెనని కోరుచున్నదా అని ఆమెను అడిగినాడు. ఆమె "అవును" అనినది మరియు ఆయనకు ధన్యవాదములను తెలిపినది. కూటము త్వరగా ప్రారంభమయినది. శ్రీమతి. ఎకెన్‌బర్గ్ మునుపు ఎన్నడునూ ఆమె జీవితములో విననటువంటి ప్రసంగము అది. ఆ ప్రసంగము ఆమెను ఏడ్చేలా చేసినది మరియు భయభక్తులతో నింపినది. ఈ దినమున ఆమె పట్ల ఎంత దయగా ప్రవర్తించుచున్నారో, ఆ విధముగా ఆమె పట్ల ఎన్నడునూ దయగా ప్రవర్తించలేదు, ఈ అద్భుత కార్యములను గురించి కూడా ఆమె ఎన్నడునూ వినలేదు. ఇప్పుడు ఆమె ప్రార్ధనాకార్డు పిలువబడినది మరియు ఆమె ఈ దైవజనుని ముందు నిలువ బడవలసియున్నది. ఆమెకంటే ముందు 14 మందికి ప్రార్ధన చేయబడినది మరియు మిగతావారు సభికులలో నుండి పిలువబడినారు కావున ఆమె వైద్యులు చెప్పలేని జవాబులను ఈ వ్యక్తి ఆమెకు చెప్పగలడని ఆమె ఎరిగియుండెను.

కొద్ది క్షణములలోపు రోజ్ ఎకెన్‌బర్గ్ రెవ. బ్రెన్‌హాం ముందు నిలువ బడినది. ఆయన ఆమె మరణముతో ఆవరించబడియున్నదని ఆమెతో చెప్పినాడు. మరియు కాలేయపు కాన్సర్ వ్యాధి ఆమెకు ఉన్నదని చెప్పినాడు. ఆయన ఆమె కొరకు ప్రార్థించినట్లయిన దేవుడు ఆమెను స్వస్థపరుస్తాడని ఆమె నమ్ముచున్నదా అని ఆయన ఆమెను అడిగినాడు. ఆమె సమాధానము "అవును". ఆమె కన్నీళ్ళు కార్చుట ప్రారంభించినది.

మరుసటి దినము, 1956, అక్టోబర్20 ఉదయము 7 గంటలకు రోజ్ ఎకెన్‌బర్గ్ దేహములో నుండి కుళ్ళిపోయిన మాంసపు పొడవాటి ముక్కలు మరియు బాగా క్రిమి దోషం కలిగిన రక్తము బయటకు వచ్చినవి. మరుసటి వారము 1953, అక్టోబర్ 24, ఉదయము 11 గంటల వేళ గట్టిగా ఉన్న కణితి మరియు మరింత కుళ్ళిపోయిన మాంసమును ఆమె విసర్జించినది, తరువాత సాధారణ రక్తస్రావము జరుగుట వలన చెడువాసన మరియు కుళ్ళిపోయిన రక్తము మొత్తం ఆమె దేహములో నుండి వెళ్ళి పోయినది.

స్నేహితులారా, రోజ్ ఎకెన్‌బర్గ్ ఈనాటికి జీవించుచున్నది మరియు ప్రభువు పట్ల నిజముగా మార్పుచెందిన వ్యక్తిగా ఉన్నది. అది నిజముగా దేవుని దీవెన, కాని జ్ఞాపకముంచుకొనండి. అది ఎచ్చట రోజ్ ఎకెన్‌బర్గ్‌నకు ప్రారంభమాయెను-బస్‌ల కొరకు వేచియుండునపుడు కూర్చుండు బల్లయొద్ద ఎచ్చటైతే శుభసమాచారమునకు సాక్షిని కలుసుకొనినదో అచ్చటనే.

యాభై లక్షల జనాభా కలిగిన ఆ పట్టణములో దేవుడు ఆమెను బొత్తిగా తెలియని కొత్తవ్యక్తి యొద్దకు నడిపించినాడు..నీవు ఈమెగా ఉండ గలవు. ప్రియస్నేహితుడా, తరువాత నీవు బస్‌స్టాప్‌లో బల్లమీద ఒంటరిగా కూర్చొండియున్నప్పుడు, కారులో ఉన్నప్పుడు, లేదా వీధిలో ఉన్నప్పుడు లేదా కాఫీ షాపులో ఉన్నప్పుడు, అది ఎచ్చటైనా, చనిపోవుచూ ఆశలేని, తూలుచూ యున్న మానవజాతికి జీవమును తెచ్చు మాటలను నీ పెదవుల పైన మరియు నీ హృదయములో కలిగియుండగలవు. కావున సాక్ష్యమిచ్చుట కు జ్ఞాపకముంచుకొనుము...మరియు....కృపాదూతగా.....నీవు ఉండగలవు.

# బలిష్టుడైన జయశాలి

ఈ రాత్రి నేను ప్రభువైన యేసు యొక్క ప్రకటన గ్రంధములో నుండి, 6వ అధ్యాయము, మొదటి రెండు వచనములను చదువవలెనని ఆశించు చున్నాను. దేవుని వాక్యము ఈ రాత్రి కొద్దిక్షణాలపాటు బోధించుటకు నా అంశము **బలిష్టుడైన జయశాలి.**

శ్రమలకంటే ముందే ఎత్తబడుట సంభవించునని నా పూర్ణ హృదయముతో నేను నమ్ముచున్నాను. ఇప్పుడు దీనితో విభేదించే అనేక మంది బోధకులు అచ్చట ఉన్నారు కాని నాకు చదవు లేదు మరియు నేను బైబిల్‌ను తరుచుగా మాదిరిలతో అధ్యయనము చేయుదును మరియు దేని ఛాయనైనా అర్ధము చేసుకొనినట్లయితే, అప్పుడు మనము దాని యొక్క అసలు రూపము ఎలా ఉంటుంది అనే దానిని గురించిన సాధారణ అవగాహ నను కలిగియుండగలము. నోవహు కాలములో జలప్రళయము వలె: నోవహు కాలము వరకు ఒక నీటి చుక్క కూడా ఎన్నడును కురియలేదు.. జలప్రళయము నుండి రక్షించబడేవారందరు ఓడలో ఉన్నారు మరియు తలుపు మూయబడినది. మరియు ఒక్క అగ్నిగోళమైనా ఆకాశము నుండి సొదొమ, గొమొర్రాలపై పడేముందు, లోతు పట్టణమును విడిచి పెట్టవలసియున్నది మరియు ఈ పట్టణముల మీదకు రాబోవుచున్న తీర్పునుండ విడుదల కావలసియున్నది-ఎందుకనగా నీతిమంతుడైన న్యాయాధిపతి అనీతిమంతులతో పాటు నీతిమంతులకు తీర్పు తీర్చడు. ఎందుకనగా క్రీస్తు తన స్థానములో తీర్పు తీర్చబడినపుడు విశ్వాసికూడా తీర్పు తీర్చబడినాడని మనము చూచుచున్నాము. ఆయన మన తీర్పును ఇంతకమునుపే క్రీస్తులో అంగీకిరించిన తరువాత మనలో ఒకరికి పరిశుద్ధదేవుడు మరలా తీర్పు తీర్చుట అన్యాయము.

ఇప్పుడు మన అంశము "బలిష్టుడైన జయశాలి" యొద్దకు వెళ్ళుదము, మానవుడు జయించుటకు ఇష్టపడును. మరియు జయించుట అనునది గొప్ప కార్యము. అతని శత్రువును జయించిన వాడే జయశాలి-ఆ కారణము చేతనే మనము జయశీలుర కంటే అధికులము అని లేఖనము చెప్పుచున్నదని నేను నమ్ముచున్నాను. ఏలయనగా ఆయన మన కొరకు జయించినాడు.

ఈ గొప్ప కాలములలో ఉన్న వ్యక్తులు ముందుకు వెళ్ళుచూ, జయించు నప్పుడు తరువాత, తరచుగా మనము ఉత్సవము జరుపుకొంటాము.

మనకు బోధించబడినది ఏమనగా చనిపోయిన జర్మనీ నాయకుడు, అడాల్ఫ్ హిట్లర్ ఫ్రాన్సు దేశమును జయించినప్పుడు, ఆయన జయసూచకపు ప్రవేశద్వారం వద్ద కూర్చొనియున్నాడు మరియు తన గొప్ప సైన్యము వెళ్ళుచుండుట, ఆయన యుద్ధటాంకులు, వెళ్ళుచుండుట, ఆకాశమును చీకటిమయము చేయునంతవరకు తలపైన గర్జించుచున్న ఆయా విమానములను గమనించుచున్నాడు. కాని అది...అయిపోలేదు. ఎందుకనగా, ఒక వ్యక్తి జయశాలి అయినట్లయితే, అతని ఉద్దేశ్యములు సరిగా యుండవలెను మరియు అతని లక్ష్యములు సరిగా ఉండవలెను...మరియు నీవు ఆటను ధర్మముగా ఆడకపోతే, నీవు ఎంత జయశాలివైనా విషయము కాదు. నీవు గెలుచువానిగా యుండుటకు నీవు సత్యవంతునిగా యుండవలెను, ఏ మోసగాడు ఒక ఆటను గెలువలేడు.. కాని హిట్లర్ ఎన్నడు నియమములను పాటించలేదు..సమస్త అధికారము ఆయనకే కావాలని కోరుకున్నాడు..కావున అతన తన లక్ష్యము నందు తప్పిదముగా ఉన్నాడు. హిట్లర్ యొక్క అవే విధానములను మరియు అవే ఉద్దేశ్యములతో ఉండిన ఏ వ్యక్తి అయినా అతను అంతమైన రీతిగానే అంతమవును.

మనకు బోధించబడినది ఏమనగా గొప్ప కాన్‌స్టాంటైన్ రోమాకు వెళ్ళే దారిలో ఉండగా యుద్ధము జరుగుటకు కొంచెం ముందుగా అతను ఒక కలగనివాడు. ఉదయకాలమున పోరాడుటకు అతను ప్రతిపాదించిన యుద్ధము యొక్క ప్రతిఫలము ఎలాగు ఉంటుందోనని అతను నిద్రపోవుటకు ముందు ఆ సాయంకాలము అతను చింతించినాడు. ఆ రాత్రి అతను క తెల్లని సిలువను గురించిన కల కనినాడు. మరియు ఒక స్వరము “దీని చేత నీవు జయిస్తావు” అనీ పలికినది. కావున అతను తన సహచర సైనికులను ఆ రాత్రి యందు మేల్కొలిపించినాడు. వారు వారి డాలులపైన ఒక తెల్లటి సిలువను చిత్రీకరించినారు, అతను తప్పక జయించినాడు.

నేను ఇప్పుడు మరొక వ్యక్తి గురించి ఆలోచించుచున్నాను. కొన్ని సంవత్సరముల క్రితం నేను బెల్జియం, వాటర్లూ ప్రాంతములో నిలబడినాను.

అచ్చట నెపోలియన్ అనే పేరు గలవ్యక్తి రక్తపాతముతో, అవమానముతో తన అపజయమును పొందినాడు. నేను అచ్చట నిలబడియుండగా ఎవరో ఒక వ్యక్తి నాకు ఒక చిన్న పుస్తకమును అందజేసినాడు. నేను ఈ గొప్ప వ్యక్తియొక్క చరిత్రను చదువుట ప్రారంభించినాను. అతను ఒక గొప్ప యుద్ధ యోధునిగా ప్రారంభించినాడు. 33 సంవత్సరాల వయస్సులో ప్రపంచం మొత్తమును అతను జయించినాడు. కాని అతను కూడా తప్పిదమైన ఉద్ధేశ్యములను కలిగియున్నాడు....అతను అధికారము తనకే ఉండాలని అనుకొనినాడు. అతను ప్రతిఒక్కరు తనకు భయపడాలని అనుకొనినాడు. 33 సంవత్సరాల వయస్సు నెపోలియన్ కలిగియున్నప్పుడు, నెపోలియన్ తలంపుకు వచ్చిన సర్వ ప్రపంచము వణికిపోయినది-అతను ఒక చెడ్డమనిషి, ఒక నరహంతకుడు, అతను మద్యపానమును నిషేధించిన వానిగా ప్రారంభించినాడు మరియు త్రాగుబోతుగా చనిపోయినాడు. నీవు తప్పిదము చేత జయించలేవు. ఒప్పు మాత్రమే జయించును.

ఒక సంఘుశాఖపైన మరొక సంఘుశాఖను నిర్మించుట ద్వారా నీవు ఎన్నడు జయించలేవు-నీవు ఆటంకములను వదిలివేయుచుండగా నీవు జయిస్తావు. క్రీస్తు యొక్క సమస్తదేహములోనికి పరిశుద్ధాత్మను రానిమ్ము. మనము స్వార్ధ పూరితమైన ఉద్దేశ్యములతో ఎన్నడును జయించలేము. దేవుడు పాపమును అసహ్యించుకొనును, ఆయన దానిని ఎన్నడును సత్యముపైన జయము పొందనివ్వడు. నెపోలియన్ 33 సంవత్సరాల వయస్సులో ప్రపంచమును జయించినాడు మరియు పాపము అతనిని జయించినది-కాని ఓ, 33 సంత్సరముల వయస్సులో చనిపోయిన మరొక వ్యక్తి ఉన్నాడు, ఆయన లోకమును జయించినాడు. పాతాళమును జయించినాడు మరియు మరణమును జయించినాడు మరియు మానవజాతి యొక్క ప్రతి శత్రువును జయించినాడు. ఆయనే మన ధన్యకరమైన ప్రభువైన యేసు, బలిష్టుడైన జయశాలి. ఆయన తన కొరకు తాను జయించటానికి రాలేదు. ఆయనను పంపినవానియొక్క చిత్తమును నెరవేర్చుటయే ఆయన ఉద్దేశ్యము. ఆయన తన కొరకు తాను పోరాడలేదు. ఆయన తన్ను తాను అర్పించుకొనినాడు. ఆయన సిలువపైన "నేను నా తండ్రితో నేరుగా

మాట్లాడగలను మరియు ఆయన నేరుగా నా కొరకు దూతల సమూహములను పంపును" అని అన్నాడు. కాని ఆయన ఆదాము యొక్క పడిపోయిన సంతతి కొరకు సయించటానికి వచ్చినాడు. ఆదాము యొక్క పడిపోయిన సంతతి యొక్క ప్రతి శత్రువును ఆయన జయించినాడు. మరియు వారు ఆయన పాదముల క్రింద ఉంచబడినారు.

దయ్యపు శక్తి చేత బంధింపబడి, గొలుసులతో కట్టివేయబడిన ఒక వ్యక్తి ప్రక్కన ఆయన నిలుచుండి యున్నప్పుడు, ఆయన ఇచ్చట ఉన్నప్పుడు, మన ప్రభువైన బలిష్టుడైన జయశాలిని నేను చూడగలుగుచున్నాను. అతని బలమును బట్టి, ఏ సైన్యము అతనిని బంధించలేకపోయినది, మరియు అతను తరచుగా తన సంకెళ్ళను తెంచివేసేవాడు, ఎవరు అతనిని జయించ లేకపోయినారు. దయ్యపు ఆత్మలు అతనిని మానవులలో నుండి తరుముకొని పోయినవి. అతను తన నివాసమును సమాధుల మధ్య ఏర్పాటు చేసుకొని నాడు. అతని మార్గమున వెళ్ళినవారందరినీ అతను జయించినాడు. కాని ఒక దినమున మార్గములో ఒక చిన్న మనుష్యుడు వచ్చినాడు-బైబిల్ "మనము అపేక్షించుటకు ఆయన యందు ఏ సౌందర్యము లేదు", అని చెప్పినది. ఈ దయ్యము ఆ చిన్న వ్యక్తిని నేను జయించే సమయము ఇదియే అనుకొన్నది-అవి ఈ వ్యక్తిని పట్టి ఉన్నాయి. బయటికి వచ్చి, ఆయనను కలుసుకొనుటకు మార్గములోనికి వచ్చినాయి. అవి ఆయనను జయించుటకు ఆయన వైపు పరిగెత్తుకొని వచ్చుచుండగా, ఆయన తన కన్నులెత్తి చూచినాడు మరియు అవి వాటి ప్రవర్తనను మార్చుకొనినవి. ఆయనను జయించుటకు ప్రయత్నించటానికి బదులుగా అవి "నీవు దేవుని పరిశుద్ధుడవు, మా సమయము రాకమునుపే మమ్ములను బాధించుటకు నీవు ఎందుకు వచ్చినావు" అని అనినవి. అవి వాటి యొక్క సాటియైన వ్యక్తిని కలుసుకొనినాయి అని అవి ఎరిగినాయి. పరలోకపు గొప్ప బలిష్టుడైన జయశాలి అచ్చట నిలువడియున్నాడు. సంకెళ్ళను తెంచునంత శారీరమైన బలము గలిగిన వ్యక్తిగా ఆయన లేడు. దెయ్యము పట్టిన వానిని పట్టియుంచ గలిగిన శారీరకమైన సమర్థుడుగా ఆయన లేడు. కాని ఎవరికైతే దయ్యములు వంగవలసియున్నదో, ఆ సర్వశక్తుడైన దేవుని యొక్క శక్తి ఆయనలో ఉన్నది

మరియు ఆయన ఈ శత్రువును జయించినాడు. ఇక నుండి ఎవరైన ఆత్మ చేత బంధింపబడిన ఆదాము సంతతివారు, ఈ గొప్ప బలిష్టుడైన జయశాలి యొక్క నామమును తీసుకొని, వాడిని వెళ్ళగొట్టే భాగ్యము కలదు.

జ్వరపీడితురాలై, రోగగ్రస్తురాలిగా యున్న పేతురు అత్త ఇంటిలోనికి ఆయన వచ్చుచుండగా, మన బలిష్టుడైన జయశాలిని, ఆయనను నేను చూడగలుచుచున్నాను. ఆయన ఒక్క మాటను కూడా పలుకలేదు, ఆయన ఆమె దగ్గరికి నడిచివచ్చి, ఆమె చేతిని తాకినాడు. మరియు రోగము జయించ బడెను. ఆదాము సంతతి కొరకు ఆయన వ్యాధిని జయించినాడు. ఒక రోజు ఆయన సన్నిహిత అన్యోన్య స్నేహితుడు మరణించినాడు మరియు ఆయన నాలుగు రోజు ప్రయాణమంత దూరము వెళ్ళియున్నాడు. ఆయన అచ్చటకు వెళ్ళే సమయమునకు, అతని దేహములో పురుగులు ప్రాకు చున్నాయి. ఆయన కరచాలనము చేసిన చెయ్యి, ఆయన కౌగిలించుకొనిన భుజములు మరణముతోను, కుళ్ళుతోను జయించబడినవి. లాజరసు ప్రక్కన ఆయన నిలవబడియుండగా నేను ఆయనను చూడగలుగుచున్నాను. ఆయన కండ్లు కన్నీటితో నిండియుండగా, ఆయన "లాజరూ, బయటికి రమ్ము" అని పలికినాడు. కుళ్ళు తన బాధితుడిని విడిచిపెట్టినది. మరణము ఆ మనుష్యుని యొక్క ప్రాణమును విడుదల చేసినది ఎందుకనగా బలిష్టుడైన జయశాలి పలికియున్నాడు. దీనిని ఆయన ఆదాము పిల్లలందరి కొరకు చేయగలడు. ఆయన నా స్నేహితుడుగా కూడా ఉన్నందుకు నేను సంతోష పడుచున్నాను. కొద్దికాలము యేసు ఆలస్యము చేసినట్లయితే ఆ విధముగా మనమందరము ఉందాము.

ఒక రాత్రి ఆయన సముద్రమును దాటుచుండగా, భూమి యొక్క బలమైన భూతాలు అవిధేయత చూపినాయి. గాలులు తీవ్రమై, సముద్రమును గొప్పగా తలక్రిందుగా చేయుచున్నప్పుడు, ఆయన చిన్న దోనె యొక్క చివరన విశ్రాంతిని తీసుకొంటున్నాడు. వెంటనే చిన్న దోనె ఎక్కువ నీటితో నిండి పోయినది. శిష్యులు బాగా భయపడినారు. వారు ఆయనను నిద్రలేపడానికి త్వరపడినారు. ఆయన నిద్రలేచినప్పుడు ఆయన వారిని "ఓ, అల్ప విశ్వాసు లారా మీ విశ్వాసము ఎక్కడ ఉన్నది?" అనుచూ గద్దించినాడు. మరొక

మాటలో చెప్పాలంటే "నేను దిన దినము ఈ కార్యములన్నింటిని చేయు చుండుట మీరు చూచినారు, దెయ్యముపట్టినవాడు విడుదలచేయబడుట, స్వతంత్రుడగుట మీరు చూచినారు నీ అత్తను జ్వరము విడుచుట నీవు చూచినావు, మృతులు లేపబడుట మీరు చూచినారు, మీకు విశ్వాసము ఎక్కడ ఉన్నది?" అప్పుడు ఆయన తన పాదమును ఓడ అమరము మీద మోపి, పైకి చూచి "నిమ్మళించుము" అని పలికినాడు. సమస్త అలలు, తల్లి చేతులలోని శిశువు వలె నిశ్శబ్దమైపోయినాయి. గాలులు మరియు అలలు ఆయనకు లోబడినాయి.

వారు ఎక్కడికైతే వెళ్ళుచున్నారో, ఆ సముద్ర అద్దరిని, బాగవుటకు తన సమస్త డబ్బును ఖర్చుపెట్టి, ఇంకనూ రక్తస్రావముతో రోగిగా ఉన్న ఒక చిన్న స్త్రీ అచ్చట నివసించినది. ఆమె డబ్బు తీసుకొనిన వైద్యులు ఆమెకు నమ్మకముగా సహాయము చేయుటకు, గట్టిగా ప్రయత్నించినారు, వారు చేయగలిగినంతా చేసినారు. కాని ఇంకనూ రక్తము స్రవిస్తూనే యున్నది. యేసు ఆమె మార్గమున వచ్చుచున్నాడని ఆమె వినినదై, సముద్ర తీరమునకు వెళ్ళినది– ఆమె శక్తి అయిపోయేంతవరకు, జనసమూహములో ఆమె పెనుగులాడినది, కాని ఆమె విశ్వాసము ఆయన వస్త్రపు చెంగును ముట్టవలెనని ఉన్నది ఈ కార్యమును ఆమె చేసినది బలిష్టుడైన జయశాలిని ముట్టిన తరువాత వైద్యుల మందులకు లొంగని వ్యాధి బలిష్టుడైన జయశాలి యొక్క చిత్తమునకు లోబడినది, రక్తస్రావము ఆగిపోయినది.

యాయిరు ఇంటిని మరణము మొత్తుట జ్ఞాపకమున్నదా? ఆయన పండ్రెండు సంవత్సరాల చిన్న బాలిక చాలా జబ్బు పడినది. వారు వచ్చి, యేసును రమ్మని కోరినారు. కాని ఆయన యాయిరు ఇంటిని సమీపించు చుండగా, వార్తాహరులు ఆయనను మరలా కలుసుకొని బోధకుని ఇబ్బంది పెట్టవద్దు ఎందుకనగా కుమార్తె చనిపోయినది అని చెప్పినారు. ఇప్పుడు అంతా అయిపోయినది. మనము కూడా కొన్నిసార్లు అలాగే అవుతాము. ఆశలేదని మనము అనుకొంటాము. కాని ఆయన ఇంకను బలిష్టుడైన జయశాలిగా ఉన్నాడు. ఏ ఆశ లేనప్పుడు, ఆయన ఇంకనూ అదే రీతిగా యున్నాడు. నిశ్చయముగా అంతా అయిపోయినదని వారు అనుకొనినారు.

కాని మన ప్రభువు యొక్క అమూల్యమైన కండ్లు యాయిరు వైపు తిరిగి "భయపడకు, కేవలము నమ్ముము, నీవు ప్రభువు మహిమను చూస్తావు" అని అన్నాడు.

ఎక్కడైతే కాలము యొక్క ముగింపు మాత్రమే బయలుపరచే యాయిరు కుమార్తె యొక్క మరణపు చెరలోనికి యేసు వెళ్ళెను. కాని ఆది మరియు అంతమును ఆమె ప్రక్కన నిలువబడియున్నదని నీవు గ్రహించినావా? ఆయన ఆమె చేతిని పట్టుకొని కుమారీ, లెమ్ము అని అనెను. మరణము జయించ బడెను ఆమె తన పాదములపై లేచి నిలువబడెను మరియు జీవించెను. మానవుడు ఎన్నడైనా కలిగియున్న అత్యంత గొప్ప శత్రువు మరణము-మానవులందరికి-మరియు ఆయన ఒకరోజు కల్వరికి వెళ్ళినాడు. అచ్చట ఆయన సిలువపైన భరించినాడు-ఒకసారి, అందరికొరకు సర్వమానవజాతి కొరకు విజయమును ప్రసాదించినాడు. ఆయన మానవుడు ఎన్నడును కలిగియున్న అత్యంత గొప్ప శత్రవును జయించినాడు-ఆయన మనందరి కొరకు మరణమును జయించినాడు. ఆయన చనిపోయినప్పుడు అది అంతము కాలేదు ఆయన ఇంకనూ బలిష్టుడైన జయశాలిగా ఉండవలసి యున్నది. కావున ఆయన వెళ్ళి చెరలో ఉన్న ఆత్మలకు బోధించెనని బైబిల్ చెప్తుచున్నది. వారు నోవహు వర్తమానమును, హానోకు వర్తమానమును తిరస్కరించినవారు సొదొమలో ఉన్నవారు మరియు ప్రవక్తను తిరస్కరించిన వారు బలిష్టుడైన జయశాలిగా, ప్రతి ప్రవక్త యొక్క వర్తమానము నకు జవాబుగా ఆయన వారికి సాక్ష్యమిచ్చినాడు. కాని వారు జీవమరణ ముల మధ్య దాటిపోయినారు, వారు విభజనరేఖను దాటినారు. మరియు వారికి ఏ ఆశ లేదు. ఆయన దయ్యముల చెరలోనికి వెళ్ళినాడు-దెయ్యములు ఆయన వాటిని చెల్లాచెదరు చేసినాడు, ఆయన వెళ్ళిన అత్యంత అంధకార మయమైన పాతాళములోనికి నేరుగా ఆయన వాటిని చెల్లాచెదురు చేసినాడు ఆయన దేహము సిలువపైన నిమ్మళముగా యున్నప్పుడు, ఇంకను ఆయన ఉనికిలో ఉన్నాడు. ఆయన ఇంకనూ గొప్ప, బలిష్టుడైన జయశాలిగా ఉన్నాడు. 1900 సంవత్సరాలు గడిచిపోయిన తరువాత కూడా ఆయన ఇంకనూ బలిష్టుడైన జయశాలిగా ఉన్నాడు. మరియు ఆయన ఎప్పుడు

బలిష్టుడైన జయశాలిగానే ఉంటాడు. ఆయన పాతాళపు ద్వారములను సమీపించినప్పుడు, (మనము ఇచ్చట ఒక చిన్న నాటకమును ఉపయో గిద్దాము) సాతాను బయటకు అడుగుపెట్టి ఈలాగు చెప్పుట నేను చూడగలు గుచున్నాను. "కావున ఇప్పుడు నీవు నాకు దొరికినావు-కావున చివరకు నీవు ఇక్కడకు వచ్చావు, నేను ఆ సంతానమును ఎల్లవేళలా నాశనము చేయుటకు ప్రయత్నించాను, నేను హేబేలును చంపినప్పుడు, నీవు నాకు చిక్కావని అనుకొనినాను. నేను ప్రవక్తలను చంపినప్పుడు నీవు నాకు చిక్కావని నిశ్చయత నేను కలిగియున్నాను. మరియు యోహానుకు శిరచ్ఛేదము చేయించినపుడు నీవు నాకు చిక్కావనిన నిశ్చయత నేను కలిగియున్నాను. కాని ఇప్పుడు నీవు ఇచ్చట ఉన్నావు నీవు నా రాజ్యములో ఉన్నావు మరియు నీవు నా ఆధిపత్యము క్రింద ఉన్నావు మరియు నీవు నా అధికారము క్రింద ఉన్నావు ఎందుకనగా నీవు పాపిగా చనిపోయినావు" ఓ, యేసు "సాతానా, నేను కన్యకకు జన్మించిన దేవుని కుమారుడను, నా రక్తము సిలువపైన ఇంకనూ తడిగానే యున్నది, ఆదాము యొక్క పడిపోయిన సంతానము కొరకైన ప్రతి న్యాయబద్ధమైన అవసరతను నేను తీర్చాను. మరియు నేను ఇక్కడకు స్వాధీనపరుచుకోవటా నికి, జయించుటకు దిగి వచ్చాను" అనుట నేను వినగలుగుచున్నాను. ఆయన సాతాను దగ్గరికి వెళ్ళి మరణము యొక్కము పాతాళము యొక్క తాళపు చెవులు లాక్కొని, ఆయన ప్రక్కన వ్రేలాడదీసుకొని, వాడు ఎక్కడకు చెందినవాడో, అగాధములలోనికి సాతానును తన్నినాడు. ఇంకనూ బలిష్టుడైన జయశాలి.

ఆయన మరణముపైన పాతాళము పైన జయశీలుడై, సమాధి మీద జయము పొందుటకు, భూమి మీదకు బయలుదేరినాడు కాని ఆయన గొప్ప మార్గముల గుండా వచ్చుచున్నప్పుడు, కొన్ని పాటలను పాడుచుండుట ఆయన విన్నాడు. మరియు ఆయన పరదైసు ద్వారముల యొద్దకు వచ్చుచున్నాడని ఆయనకు తెలుసు. అచ్చటనే నోవహు వర్తమానమునకు చెవియొగ్గిన వారు ఉన్నారు, ప్రవక్తల వర్తమానమునకు చెవియొగ్గినవారు వేచిచూచుచున్నారు. ఎందుకనగా వారు పైకి వెళ్ళలేరు. అచ్చట భూమి మీద పాపపు పొగమంచు వ్రేలాడుచున్నది మరియు ఎద్దుల, మేకల, గొర్రెల

యొక్క రక్తము మానవునికి ప్రాయశ్చిత్తము చేయలేదు. కావున వారు పరదైసు అని పిలువబడే స్థలములో ఉన్నారు. అచ్చట భూమిపై పాపపు పొగమంచు ఉన్నది. కావున వారు పైకి ఎక్కిపోలేరు-ఆయన మాత్రమే క్రిందకు రావలసియున్నది.

ఆయన పరదైసు ద్వారము యొద్దకు నడుచుకొంటూ వచ్చి, దానిని నెమ్మదిగా తట్టినాడు. తండ్రియైన అబ్రాహాము ద్వారము తెరచినాడు మరియు అతను కొద్ది సెకన్లపాటు మంత్రముగ్ధుడై నిలిచినాడు, అప్పుడు అతను "శారా, ఒక్క క్షణం ఇక్కడకు రా, నీవు ఎవరికైతే అప్పములు కాల్చినావో, ఆయన ఇలాంటి వ్యక్తే కాదా? ఆరోజు సింధూర వృక్షము క్రింద కూర్చొనిన వ్యక్తి ఈయన కాదా?" అని అరచెను. శారా, ఆయన గుడారము వైపునకు తన వీపును త్రిప్పినవాడు, నేను నా హృదయములో నవ్వినప్పుడు నా తలంపులను ఆయన గ్రహించెను. తరువాత నా వృద్ధాప్యము నందు నేను శిశువును కందును" అని ఆయన చెప్పెను. యేసు పలికెను. "పిల్లలారా, నేను ఇప్పుడు మిమ్ములను తీసుకొని వెళ్ళుటకు వచ్చాను-పాపము అని పిలువబడే భయంకరమైన దానిని నేను జయించినాను" అని చెప్పెను. అప్పుడు ఒక వ్యక్తి అబ్రాహాము వెనుకగా వచ్చినాడు, ఆ వ్యక్తి అబ్రాహాము భుజము మీద నుండి తొంగి చూడగా, అతను కూడా మంత్రముగ్ధుడైనాడు. అతను ప్రవక్తయైన దానియేలు మరియు అతను "అదే రాయిని ఈ లోకపు రాజ్యములను నాశనము చేయుటకు చేతి సహాయము లేకుండా పర్వతము నుండి తీయబడుట నేను చూచినాను" అని అరచినాడు. అప్పుడే ఇంకొక వ్యక్తి వచ్చినాడు-అతను ప్రవక్తమైన యెహెజ్కేలు, అతను యేసును చూడగానే "గాలిలో పైన అచ్చట చక్రము మధ్యలో చక్రము తిరుగుట నేను చూచినాను" అని అన్నాడు. ప్రతి ఒక్కరు వచ్చి ఆయనను వారు బోధించిన రూపములలో ఆయనను చూచినారు. అప్పుడు ముగ్గురు వ్యక్తులు పరిగెత్తుకుంటూ వచ్చినారు, ప్రభువును చూచుటకు వారు అబ్రహామును వేగముగా దాటినారు. వారు షద్రకు, మేషాకు, అబెద్నెగోలు. వారు అరచినారు. ఎలుగెత్తి ఏడ్చినారు. నెబుకద్నెజరు మమ్ములను లోపల పడవేసినప్పుడు, అగ్నిగుండములో మాతో నిలిచిన వ్యక్తి ఈ వ్యక్తియే.

ఓ, నా స్నేహితులారా, ఈ రాత్రి మనము ఆయనను గురించి పాడినాము, మనము ఆయనను స్తుతించినాము, మరియు ఆయన వృత్తాంత మును దరిదాపుగా భూమి అంతటా ప్రకటించినాము. కావున మనము ఆయనను షారోను పుష్పము వలె. లోయలోని వల్లి పద్మము వలె, మన ప్రాణములకు పదివేలమందిలో అత్యంత సౌందర్యకరమైన వ్యక్తిగా, అల్ఫా మరియు ఓమెగా, ఆది మరియు అంతమును, మహిమరాజుగా చూచి నప్పుడు అది ఏమైయుండును.

ప్రభువు వారితో "నన్ను వెంబడించండి" అని అన్నాడు. ఆయన సమస్త పాత నిబంధన పరిశుద్ధులతో, భూమికి పైగా బయలుదేరినాడు, ఆయన వారిని నడిపించుచున్నాడు. ఆయన అంగీ ఆయన స్వంత రక్తములో ముంచబడినదై ఉన్నది. ఆయన పైన ఉన్న వాతావరణమును జయించినాడు, ఆయన నామము దీవించబడునుగాక, ఆదాము యొక్క తప్పిపోయిన పిల్లలందరూ, ప్రార్థించుకుంటూ విజయము పొందగలుగునట్లుగా, ఆకాశములో ఆయన ప్రదేశమును ఏర్పరచగలుగునంతవరకు, భూమిని ఆవరించియున్న పాతాళపు పొగమంచును ఆయన కోయుచూ వెళ్ళినాడు. ఆయన వాతావరణములను జయించినాడు, ఆయన పాపమును జయించినాడు, ఆయన మరణమును జయించినాడు, ఆయన పాతాళమును మరియు సమాధిని జయించినాడు మరియు ఆయన జయకరముగా లేచినాడు–అత్యున్నతమైన నక్షత్రములకు పైగా, సూర్యుడు మరియు చంద్రుని పైగా ఆయన పాతనిబంధన పరిశుద్ధులతో పాటుగా లేచినాడు. ఓ, ఒక నిజమైన జయశాలితో ఒక గొప్ప ఊరేగింపు ఎలా ఉండును. కొద్ది సమయము తరువాత వారు ఆ మహిమకరమైన పట్టణమును చూడగలుగు నంత దగ్గరగా వచ్చినారు. అబ్రాహాము శారాతో "ప్రియులారా, ఇచ్చటకు రమ్ము" అని అన్నాడు. ఆమె ఇస్సాకును రమ్మని పిలిచినది ఇస్సాకు యాకోబును పిలిచి నాడు, యాకోబు యేసేపును పిలిచినాడు, వారు అబ్రాహాము ప్రక్కకు రాగా, ఆయన ఏ పట్టణమునకైతే దేవుడు శిల్పి, నిర్మాణకుడుగా యున్న నేను చూచిన పట్టణము ఇదే, ఈ పట్టణమును వెదుకుచూ, నేను భూమిమీద సంచరించాను, దానిని ఎన్నడు కనుగొనలేదు.

కాని మనము ఇప్పుడు ఈ గొప్ప ద్వారములను సమీపించుచున్నాము అని అన్నాడు. వారు గొప్ప వ్యక్తులుగా యుండినప్పటికి పాపమును జయించుటకు మరియు వారిని ఈ రమ్యమైన పట్టణమునకు నడిపించుటకు, బలిష్టుడైన జయశాలి అవసరమైనది.

పట్టణములో నుండి వచ్చుచున్న వెలుగు ప్రకాశవంతముగా గొప్పగా ఉన్నది. ముత్యపు గుమ్మములు అన్నియు ప్రకాశించుచున్నవి. అచ్చట యేసు ముందు ఉండి నడిపించుచున్నాడు. వెంటనే సమస్త దేవదూతలు భవనముల శిఖరముల మీదకు ఎక్కి గొప్పగా కవాతు చేయుచున్న సైన్య సమూహము లను క్రిందకు తొంగిచూచుచున్నారు. మరియు వారు సమీపించుచుండగా, పాత నిబంధన పరిశుద్ధులు గొప్పగా కేక పెట్టినారు. "మహిమగల రాజు ప్రవేశించునట్లు, నిత్యమైన తలుపులారా, తెరచుకొనండి, తెరువబడి యుండుడి" – బలిష్టుడైన జయశాలి–దేవదూతలు జవాబుగా అరచి "ఈ మహిమగల రాజు ఎవరు?" అని అన్నారు. పాతనిబంధన పరిశుద్ధులు "సైన్యములకు అధిపతియగు యెహోవా, యుద్ధములో బలశూరుడు" అని ఎలుగెత్తి అరచినారు. తలుపులు తెరచుకొన్నాయి...ఆ ద్వారము గుండా వచ్చిన ప్రతి స్త్రీ, పురుషుడు సిలువ ముందు వంగి, ఆయనను బలిష్టుడైన జయశాలిగా గుర్తించుటకు ఆయన ద్వారముల యొద్ద పాత కరుకైన సిలువను ఉంచినాడు.

ఈ గొప్ప బలిష్టుడైన యుద్ధశూరుడు చెరలోయున్నవారిని చెరగా పట్టుకొని వచ్చుచుండగా మనుష్యులకు కానుకలను ఇచ్చుచుండగా, ఈ గొప్ప పట్టణపు వీధిలో కవాతు చేయుచుండగా వేవేల మరియు వేవేల కొలదిగా అనేక రెట్లు పదివేల కొలదిగా యున్న దేవదూతలు అరచి కేరింతలు కొట్టుచూ ప్రభువును స్తుతించినారు. అడాల్ఫ్ హిట్లర్ వలె విజయోత్సవ ద్వారము యొద్ద కాదు గాని, మహిమకరమైన జగత్తులలో, లోక పాపములను జయించిన మరియు నీతిమంతులను జయకరముగా బయటకు తెచ్చిన బలిష్టుడైన జయశాలిగా ఆయన వీధులలో సంచరించుచుండగా, ఆ ఉదయ నక్షత్రమును దేవదూతలు స్తుతించినారు మరియు పాడినారు. వారు సింహాసనము నొద్దకు వచ్చువరకు వారు పట్టణము గుండా తిరిగినారు–

అచ్చట సింహాసనముపైన బలిష్టుడైన యెహోవా ఆసీనుడైయున్నాడు- యేసు సింహాషనము నొద్దకు వచ్చుచుండగా ఆయన తన మోకాళ్ళుని "తండ్రీ నీవు చేయమని నాకు అప్పగించిన పనిని పూర్తి చేసితిని, నేను పాపపు ఋణమును చెల్లించినాను, మరణము యొక్క మరియు పాతాళము యొక్క రెండింటి తాళపుచెవులను నేను కలిగియున్నాను, మరియు నీ శత్రువు ఓడింపబడినాడు, ఈ గడియ కొరకు సహనముతో వేచియుండిన మీ పిల్లలు వీరు" అని అన్నాడు. "నా కుమారుడా ఇచ్చటకు, నా సింహాసనముపైకి ఎక్కిరమ్ము, నీ శత్రువును నీ పాదపీఠముగా చేయువరకు ఇచ్చట కూర్చొనుము" అని ఆయన చెప్పుచుండగా, తండ్రిని నేను చూచుచున్నాను. అచ్చట ఆయన, ఆసీనుడైనాడు, బలిష్టుడైన జయశాలి.

ఆయన వాక్యము నందు విశ్వసించుచూ, ఆయన చెప్పిన ప్రతీది నమ్ముచూ, నా సమస్తముతో. నా శ్వాసతో, నా జీవితముతో, నాకు కలిగిన సమస్తముతో ఆయనను నమ్ముచూ-దేహము, ఆత్మ మరియు ప్రాణము- నేను ఈ రాత్రి నన్ను నేను ఆయనకు సంపూర్ణముగా సమర్పించుకొను చున్నాను. ఆయన మహిమతో వచ్చు రెండవ రాకడకై నేను ఎదురుచూచు చున్నాను నేను విచారముగా ఉన్నప్పుడు, నేను ఆనందముగా ఉన్నప్పుడు ఆయనను నమ్ముదును, నేను రోగిగా ఉన్నప్పుడు ఆయనను నమ్ముదును, నేను తప్పిపోయినపుడు ఆయనను నమ్ముదును-నాకు ఏది సంభవించిననూ, నేను ఆయనను విశ్వసించుదును.

కొద్దికాలం క్రితం సంభవించిన ఒక చిన్న సంఘటన నా మనస్సునకు వస్తున్నది. నేను దీనిని ఇంతకుముందు ఎన్నడు బహిరంగముగా చెప్పలేదు. నేను అడిరాన్‌డాక్ పర్వతములలో వేటాడుచున్నాను, నా భార్య సాక్షికముగా ఇండియానా నివాసి మరియు నేను అడవులను ఇష్టపడుదును, మీకు తెలుసు. ఏమనగా నా సంభాషణ కూడా దానిని ఎన్నడు నా నుండి తీసివేయ లేదు-నేను అడవులను, పర్వతములను ఇష్టపడుదును, అవి నా విశ్రాంతి కొరకైన కాలక్షేపకార్యకలాపాలు. నేను మొన్నటి దినమున నా భార్యతో చెప్పుచుండినాను. నేను "ప్రియురాలా, నేను చేసిన ప్రతిదానిలో దేవుడు నాకు సహాయము చేసినాడు, నేను పేద జాలరిని, కాని కొన్ని మర్మయుక్త

మైన స్థలములలో, ఒక జాలరి ఎన్నడును వెళ్ళని ప్రదేశములలో నేను కొన్ని జాతీయ రికార్డులను నమోదు చేసినాను. అది ప్రభువే. నేను 600 మరియు 700 గజాల దూరములో ఉన్నవాటిని పేల్చినాను- మొత్తం మీద కారణము లేకుండా, ఒక తుపాకీతో, ఒక గురిని 33 సార్లు వరుసగా, నేను నైపుణ్యం లేని తుపాకీని పేల్చువానిగా ఉన్నప్పుడు పేల్చినాను. అది ప్రభువే. బాగా అడవులలో తిరిగేవాని కంటే నేను కొంచెము తక్కువవానిని అని నేను తలంచాను. నేను ఎన్నడు తప్పిపోను. నేను అప్పుడే వివాహము చేసుకొనినాను. బిల్లీ అప్పుడు చిన్న బాలుడు-అతని తల్లి చనిపోయి ఐదు సంవత్సరాలైనది-మరియు నేను నా భార్యయైన మిడాను, నా కుమారుడైన బిల్లీని తీసుకొని అడిరాన్ డాక్స్ లోపలికి వెళ్ళినాను, మేము ఒక చిన్న గుడారములో ఉన్నాము. నేను అటవీ అధికారి కొరకు వేచియున్నాను. అతను పైకి రావలసియున్నది. నేను "నేను వెళ్ళి కొంత అడవి జంతువు మాంసమును తీసుకొస్తానని నేను నమ్ముచున్నాను. నీవు ఇచ్చట వేచియుండుము మరియు అటవీ అధికారి వచ్చినప్పుడు, మిడా, ఆయన మీ కొరకు గది తెరుస్తాడు" అని చెప్పాను, కావున నేను వారిని గదిని అనుకొనియున్న చిన్న గుడారములో విడిచిపెట్టినాను మరియు అడవుల లోనికి ప్రయాణమైనాను.

నేను పర్వతముల దిగువగా వెళ్ళినాను- అడిరాన్ డాక్స్‌ను నేను ఎంత బాగుగా ఎరుగుదును అంటే ప్రతి చెట్టు నాకు తెలుసు అని నేను తలంచినాను. కాని నీకు ఏదో తెలుసు అని నీవు అనుకొనే స్థలమునకు నీవు వచ్చినప్పుడు, నీవు తెలుసుకొనవలసినది నీకు ఏమియు తెలియదు. ఈ మార్గమును వెంబడిస్తూ, అడవిలోనికి నేను వేటాడుకుంటూ వెళ్ళినాను. అప్పుడు నేను వెంటాడుకుంటూ వచ్చిన పెద్ద దుప్పిని చివరకు ఎదుర్కొని నాను. నేను దానిని పేల్చినాను. రెండుగంటల సమయములో నేను తిరిగి వస్తానని మిడాకు నేను వాగ్దానము చేసిన విధముగా తిరిగి వెళ్ళుటకు నా సమయమునకు, అది ముందు సమయము కావున నేను నా మగ దుప్పిని సిద్ధపరచినాను. అడవిలో ఉన్న కుటీరమునకు బయలుదేరినాను. నేను బయలుదేరుచుండగా పొగమంచు మరియు మంచు లోయలోనికి

దిగుచుండుట నేను గమనించాను. కాని నేను నడుస్తూనే యున్నాను, చివరకు, చాలా సమయము తరువాత నేను నా దుప్పి వెనుక ప్రాంతమునకు వచ్చినాను. ఇది నన్ను కలవరపరచినది కాని నేను మరలా బయలుదేరినాను, మరలా నేను దుప్పి దగ్గరకు వచ్చినాను. ఇండియానాప్రాంతపువారు దీనిని మరణ నడక అని పిలుచుదురు. నీవు వృత్తాకారముగా నడుస్తూయుంటావు.

ఈ సమయానికల్లా గాలులు ఎక్కువగా వీచుచున్నాయి. పర్వతము లలో పొగంమంచు క్రిందకు దిగినప్పుడు నీవు నీ ముందర ఉన్న నీ హస్తమును చూడలేవని ప్రతి ఒక్కరికి తెలియును. ఎక్కడో ఒక చోటకు వెళ్ళి కన్నములో కూర్చొని, నీవు కనుగొనగలిగితే, తినటానికి ఏదో ఒకటి తీసుకొని అది దాటిపోయేవరకు, అక్కడ ఉండటమే చేయవలసిన ఏకైక పని. కాని నేను దానిని చేయలేను, నా భార్య మరియు కుమారుడు ఆ అడవులలో ఉన్నారు, వారు ఆ తుఫానులో మరణిస్తారు, కావున నేను దానిని చేయగలగలేను. నేను మరలా ప్రయత్నించవలసియున్నది మరియు నేను వెళ్ళాలి అనుకున్నంతదూరము నేను వెళ్ళిన తరువాత, "మంచిది నేను తప్పిపోయినాను" అని నేను తలంచినాను. అప్పుడు "బిల్ బ్రెన్‌హాము, ఒక్క నిమిషము ఆగు, నీవు తప్పిపోలేదు, నీవు తప్పిపోయినావని నీవు అనుకుంటున్నావు అంతే, ఒక్క నిమిషము కూర్చో, ధైర్యం తెచ్చుకొనుము" అని నేను తలంచినాను. నేను కూర్చొనుటకు ప్రారంభించుచుండగా, మంచు పడుచూయున్నది. గాలులు చెట్లను మెలికను తిప్పి, వాటిని పడవేయు చున్నవి. నేను మరలా భార్యను గురించి, బాలుని గురించి ఆలోచించాను. మిడా ఎన్నడును తన జీవితములో పట్టణము బయటకు రాలేదు, పల్లెలోనికి వెళ్ళి తిరిగి వచ్చుట తప్ప. నేను పర్వతములలో తప్పిపోతే ఆమె నా గురించి ఏమిచేయును? ఆమె పిచ్చి పట్టినదై ఆమె ఉదయమున కల్లా చనిపోవును, ఆమె మరియు నాకుమారుడు. కాని ఓ "నీవు తప్పిపోలేనంత బాగా అడవి గురించి తెలిసినవాడవు. నీవు ఈ మార్గమున నేరుగా వెళ్ళమని సహజ జ్ఞానము నీకు చెపుతున్నదని నీకు ఇప్పుడు తెలియును. ఎందుకనగా నీవు పైకి వచ్చినప్పుడు, గాలి నీ ముఖము మీదుగా వీచినది, ఇప్పుడు నీవు కొండ క్రిందకు దిగుచుండగా, అది నీ వీపు భాగమున వీయవలెను" అని

నేను అన్నాను. కావున నేను మరలా బయలుదేరాను. నేను బయలుదేరగానే ఏదో మాట్లాడుట ప్రారంభించినది "ఆపత్కాలములో నీవు నమ్ముకొనదగిన సహాయకుడను నేను" "ఇప్పుడు నా వివేకము తొలగిపోతున్నది ఒక స్వరము నాతో మాట్లాడుట నేను వినగలుగుచున్నానని నేను తలంచు చున్నాను" అని అన్నాను. నేను నా తల విదిల్చాను. నాకు నేను చెప్పుకొనినాను "యువకుడా, ప్రారంభించుము, నీ శక్తిని కూడదీసుకొనుము, వెళుతూనే యుండుము-నీవు శిబిరము వైపునకు నేరుగా బయలుదేరినావు" అని అన్నాను. కాని నేను తప్పు చేశాను. తెలియకే నేను కెనడా వైపునకు నేరుగా బయలుదేరి నాను. "నేను ప్రభువును, ఆపత్కాలములో నీవు నమ్ముకొనదగిన సహాయకు డను నేనే" అని స్వరము చెపుతూయున్నది. చివరకు నేను ఆగిపోయేంత వరకు ఆ స్వరము నా అంతరంగమందు లోలోపల మాట్లాడినది. నా తుపాకీని ఒక చెట్టుకు ఆనించినాను. నా పాత వేట టోపిని నేల మీద పెట్టాను. మోకరించి "ప్రభువా, నేను అడవి గురించి బాగా తెలిసిన వ్యక్తిని కాను-నేను తప్పిపోయాను, దౌర్భాగ్యుడను, దరిద్రుడనునైన వ్యక్తిని, నేను జీవించుటకు యోగ్యుడిని కాను. కాని నా భార్యపైన, బాలునిపైన కనికరం చూపుము" అని ప్రార్థించినాను. నేను ఏ తుఫానునైనా జయించగలనని మరియు నేను ఏ అడవినైనా జయించగలనుఅని నేను తలంచినాను. కాని నేను జయశాలిని కాను అని నేను కనుగొనినాను. మరి నేను ప్రార్థించగా దానిగురించిన నిజమైన మంచిని నేను కనుగొనినాను నేను నా పాదముల మీద నిలబడి, మరలా బయలుదేరినాను. మరియు నేను ఆలాగున చేయగా బలిష్టుడైన జయశాలి ఆయన హస్తమును నా భుజము మీద ఉంచినట్లుగా నేను అనుభూతి చెందినాను. నేను ఆగినాను, ఉలిక్కిపడినాను. నేను అడవిలో ఒంటరిగాయున్నానని నేను తలంచియున్నాను. ఎవరు నా భుజము మీద వారి హస్తమును వేసారని చూచుటకు నేను చుట్టూ తిరిగాను. కాని అచ్చట ఎవరునూ లేరు- కాని నేను వెనుకకు చూచుచుండగా పర్వతముమీద ఉన్న ఎత్తైన నిర్మాణమును నేను చూచినాను. ఈ అడవులలో నేను దానిని ఎల్లప్పుడు తేలికగా గుర్తించదగిన వస్తువుగా ఉపయోగిస్తాను. అటవీసంరక్షణ

అధికారులు మరియు నేను ఎత్తయిన నిర్మాణము వరకు టెలిఫోన్‌తీగను వేసినాము. నేను తీగను వేయుటకు సహాయము చేసినాను కావున ఆ తీగ ప్రక్కన మార్గమును నేను బాగుగా ఎరుగుదును. మరలా ఎత్తైన నిర్మాణము వైపు చూస్తూ నేను నా మరణము నకు వెళ్ళుచున్నానని, దానిని ఎరుగకయే నేను గ్రహించాను. కాని ఆయన ఆపత్కాలములో నమ్ముకొన దగిన సహాయకుడు. అది ఏమిటి, నన్ను ఆ ఎత్తయిన నిర్మాణమును చూడ నిచ్చుటకు మంచును వెనుకు దొర్లింపజేయు చున్న ఆయన బలిష్టమైన హస్తము అది. ఆయన శిష్యుల నిమిత్తము తుఫానును మరియు తరంగములను జయించినవ్యక్తి ఆయనే–మరియు ఇప్పుడు ఆయన నా కొరకు ఈ తుఫానును జయించుచున్నాడు, నాలాంటి తప్పిపోయిన దౌర్భాగ్యుడిని రక్షించటానికి, ఒక బలమైన తుఫానును ఆపు చున్నాడు.

నా ముఖమును ఆ ఎత్తయిన నిర్మాణమువైపున ఉంచియున్నాను. నేరుగా ఉన్న దిశలో ప్రయాణించుచున్నాను–చాలా చీకటి అయినది. కాని ఎత్తయిన నిర్మాణము ఉన్న దిశ నుండి నా ముఖమును త్రిప్పలేదు. ఆ ఎత్తయిన నిర్మాణము నుండి గదికి ఉన్న తీగెను నేను ఇప్పుడు తాకుతానని నాకు తెలియును. ఆ గదికి అనుకొని ఒక తాత్కాలిక గుడారము ఉన్నది. అచ్చుట నేను నా భార్యను కుమారుడిని కనుగొంటాను.

నేను నడుచుచుండగా, నేను పాడుచూయున్నాను. నేను నా ప్రభువు నందు నమ్మిక ఉంచియున్నాను. నేను ఆయన వాక్యముపైన నిలువబడి యున్నాను. నేను ఓ ఆ టెలిఫోన్ తీగెను స్పర్శించగలిగినట్లయితే అని తలంచినాను. ఆ తీగె క్రిందగా నేను వెళ్ళితే, నేను దానిని పట్టుకొనగలుగు నట్లుగా, గాలిలో నా చేతిని ఎత్తి నేను నడుస్తూనే యున్నాను. ఏదో ఒక దానిని నా హస్తము తాకుటకు ముందు నా ఆశ వదులుకొనే పరిస్థితిలో ఉన్నాను. అదిగో తీగె. నేను ఆ తీగెను వదలను. నేను నా తుపాకీను క్రిందకు విసిరివేసినాను. నా టోపిని తీసివేసాను. అచ్చుట చీకటిలో ఒక చిన్న పిల్లవానివలె ఏడ్చాను ఎందుకనగా దేవుడు నాకు సహాయము చేసి నాడని నాకు తెలియును. మరియు ఆ తీగె చివర నా భార్య మరియు పిల్లవాడు నా కొరకు ఎదురుచూస్తున్నారు ఆ పర్వతమార్గమంతటి గుండా

నేను ఆ తీగెను పట్టుకొనియున్నాను మరియు నా ప్రియులవద్దకు క్షేమముగా తీసుకురాబడినాను.

సహోదరుడా, ఒక దానికంటే ఎక్కువగా మరింత చెడుగా నేను తప్పిపోయినప్పుడు ఒక స్వరము నాతో మాట్లాడి "నేను ఇప్పటికీ నీ సమస్త పాపములను తీసివేయగలిగిన బలిష్టుడైన జయశాలిగా ఉన్నాను" అని చెప్పుట నెను వినినాను. నా తలపై భాగము నుండి నా పాదముల వరకు నన్ను కుదిపేసిన సర్వశక్తుడైన దేవుని యొక్క శక్తిపైన నా హస్తమును ఉంచినాను. నా రక్షకుడు మరియు నా ప్రియులు వేచియున్న ఆ మార్గ అంతయు వరకు నా చేతిని ఆయనపై ఉంచుతాను. సిలువ నుండి మహిమ నకు నడిపించు ఆ తీగెను నేను పట్టుకొంటాను. నేను చనిపోవువరకు ~~ఆయనను విశ్వసిస్తాను. ఎందుకనగా ఆయన నా సమస్త శత్రువులను~~ జయించినాడు. ఆయన నా వ్యాధులను జయించినాడు, ఆయన నా పాపము లను జయించినాడు. ఆయన నన్ను నా కొరకు సమస్తమును జయించిన క్రీస్తు యేసు నందు జయించువాని కంటే అధికునిగా చేసియున్నాడు.

ఓ పాపియైన స్నేహితుడా, నీవు తప్పిపోయినట్లయితే నిన్ను భద్రతకు నడిపించు ఆయన హస్తమును పట్టుకునే అవసరత నీవు కలిగినట్లయితే ఇదియే సమయము. ఈ జీవితపు తుఫానులు నిన్ను కమ్ముకొంటాయి మరియు నీవు ఎన్నటెన్నటికి తప్పిపోతావు–మన తలలు వంచి, ప్రార్ధించు చుండగా, నీ చెయ్యి చాపి ఆయనను పట్టుకొనుము.

ఈ చిన్న పుస్తకమును మీ యొద్దకు తీసుకొనివచ్చుటకు నాతో పని చేయుటకు ఇష్టపడి శ్రమపడిన లియో మెర్సియర్‌ను మరియు సలహాదారు లను నేను నిజముగా అభినందించుచున్నాను. దేవుని రాజ్యమును వ్యాపింప చేయుటకై మరియు మీకు ఒక దీవెనగా ఈ పుస్తకము ఉండవలెనని నేను ప్రార్ధించుచున్నాను. – విలియం బ్రెన్‌హాము.

### జోలియట్ యొక్క శ్రీమతి రోసెల్లా గ్రిఫిత్, జోలియట్, ఇల్లినాయిస్

ఇచ్చుట నా సాక్ష్యమును ఇవ్వవలెనని కోరుచున్నాను. ఎందుకనగా యేసు "వెళ్ళి నాకు సాక్షులై యుండుడి" అని చెప్పెను. మనము ఇచ్చిన

సాక్ష్యమును బట్టి మరియు గొర్రెపిల్ల రక్తమును బట్టి మనము జయించు చున్నాము. నేను పాతవ్యక్తిగా యున్నట్లయితే, ఇలాంటి సాక్ష్యమును నేను ఇవ్వలేను. కాని నేను నేనుగా లేను కాని నేను క్రీస్తు యేసునందు ఉన్నాను.

నేను ఏకైక కుమార్తెగా ఉన్నాను. నాకు జ్ఞాపకమున్నంతవరకు, నన్ను సంతోషపరచుదాని కొరకు నేను వెదుకుచూ ఉన్నాను. ఒకదాని కొరకు నేను వెదుకుచూ ఉన్నాను. అది ఏమిటో నాకు తెలియదు. నేను సమాధాన మును మరియు సంతోషమును వెదుకుచున్నాను. పొరుగున ఉన్న పిల్లలతో నేను ఆడుకొనవలసివచ్చేది. నేను ఎన్నడు ఇమడలేనని అగుపించేది. దక్షిణాన ఇల్లినాయిస్‌లో ఉన్న మా చిన్న పట్టణములోని మెథడిస్ట్ సంఘము నకు ఒక చిన్న బాలికగా నేను పంపబడినాను. నేను ఆరుసంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు ఉజ్జీవ కూటమునకు నా అమ్మమ్మతో కలసి వెళ్ళినాను. యేసుకు నా హృదయమును ఇచ్చుటకై రంపపు పొట్టు రహదారి గుండా వెళ్ళినాను. కాని ఎవరు నాకు సహాయము చేయలేదు. నేను ఆయన కొరకు జీవించలేనేమోనని నేను భయపడినాను. నేను ఆదివారపు బడికి, సంఘమునకు మరియు మా సంఘము నుండి, యవ్వనస్థుల కూటమునకు వేసవికాలములో హాజరయినాను. కాని వీటన్నింటి ద్వారా యేసుక్రీస్తును నా రక్షకునిగా నేను ఎరుగలేదు...(యేసును గురించిన కథలు నాకు తెలుసు, కాని ఈ సమయములో నేను ఆయనను నిజముగా తెలుకొనలేదు).

అప్పుడు మేము వేరే పట్టణమునకు వెళ్ళినాము. ఉన్నతపాఠశాల నుండి పట్టభద్రురాలైన తరువాత, ఒక కార్యాలయములో 3 నుండి 11 గంటల వరకు మరియు ఒక వారమునకు 6 మరియు 7 దినములు నేను పనిచేయుట ప్రారంభించినాను. కావున బాలికకు సాయంత్రం పనిలేనప్పుడు మేము బయటకు కలిసి వెళ్ళేవారము. అనేకసార్లు మేము చికాగోలోనికి వెళ్ళేవారము. మేము వినోదమును కలిగియున్నామని మేము తలంచినాము. మేము నాట్యమాడేవారము, చెప్పవలసిన అవసరము లేనంతగా మేము కొంత మద్యపానమును సేవించేవారము. మద్యపానమును సేవించుట వారు ఆపివేయాలనుకున్నప్పుడు వారు ఆపివేయగలిగేవారు. కాని నేను ఆపలేకపోయేదానిని. నేను వారికంటే ముందుగా, అదనపు మద్యం సీసాలను

తెప్పించేదానిని. నేను వారికంటే ముందుగా, అదనపు మద్యం సీసాలను తెప్పిచేదానిని. నేను నీతి బాహ్యాముగా లేను కాని ఆయన దృష్టిలో ఒక పాపము మరొక పాపమంత గొప్పది అని యేసు చెప్పెను. నా స్వంత ఇష్టానికి ఆవలగా ఒక దానిని చేయుటకు నేను బలవంతము చేయబడినాను అనే విషయము నా కోపమును తెప్పించినది. 1949 వ సంవత్సరములో నేను ధృవీకరించబడిన త్రాగుబోతునని నాకు తెలుసు. (నాకు నేను దానిని అంగీకరించుటకు కోరుకొనలేదు) నేను అత్యంత హీనస్థితిలో ఉన్నాను. నాకు ఏ ఆశ లేదనట్లుగా అగుపించినది. నా తల్లిదండ్రులు నాకు సహాయం చేయవలెనని అనుకొనినారు. కాని నాతో సమర్థవంతముగా ఎలా వ్యవహరించవలెనో తెలియదు. ఎందుకనగా వారిద్దరిలో ఎవరునూ మద్యపానము సేవించరు. నా హృదయము నందు నేను విడుదల చేయబడవలెనని కోరుకుంటున్నాను. మద్యపానము మీద నుండి నా మనస్సును తీసివేయటానికి ప్రతిదానిని నేను ప్రయత్నించినాను. కాని అది నా అలవాటును తీసివేయలేదు.

మద్యపానము సేవించుటకు మాన్పువారి వద్దకు వెళ్ళుటకు ప్రయత్నించవలెనని నేను చివరకు నిర్ణయించుకొనినాను. వారి సమావేశములకు హాజరగుటను బట్టి 9 నెలలుగా నేను మద్యమును సేవించకుండా ఉండినప్పటికీ ఆ సంస్థను బట్టి నేను నిజముగా సంతోషముగా లేను, నేను ప్రతిదినము పడకదిగువన ప్రార్థించేదానిని. ఎందుకనగా దేవుడు నన్ను, మద్యము త్రాగకుండా ఉంచు నిమిత్తము. ఆయన నన్ను మద్యము త్రాగకుండా ఉంచినాడు. కాని నేను సంతోషముగా గాని స్వేచ్ఛగా గాని లేను. మద్యమును మాన్పించు సంస్థలో నేను చేరుటకు ముందు ఆసుపత్రికి నేను వచ్చుట చూసి వారు విసిగిపోయేంతవరకు నేను ఆసుపత్రులకు వెళ్ళుతూ, బయటకు వస్తూ ఉండేదానిని. నేను చికాగోలో ఉన్న ఆల్కహాలిక్ ఆసుపత్రికి వెళ్ళినాను. 5 రోజులకు 150 డాలర్లు ఖర్చు ఐనది. నా వారు ధనికులు కారు. ఎందుకనగా ఆసుపత్రి మరియు వైద్యుల బిల్లులు కొండలా పెరుగుచున్నాయి. నా జీవితములోని ఈ సమయములో, నేను చాలా బలహీనముగా ఉన్నాను. బరువును కోల్పోవుతూ ఉన్నాను, మరియు దౌర్భాగ్యురా

లిగా ఉన్నాను. ఐదుగురు వైద్యులు నన్ను పూర్తిగా వదిలివేసినారు. ఆరు నెలల కాలములో నేను పిచ్చాసుపత్రిలో ఉంటానని ఒక వైద్యుడు చెప్పినాడు. పొరుగువారు నన్ను వదిలివేసినారు. సేవకులకు ఏమి చేయవలెనో తెలియ లేదు. ఒక సేవకుడు వచ్చి లేఖనముల గురించ నాతో వాదించుటకు ప్రయత్నించినాడు. నాకు ఏది అవసరమంటే, ఎవరో ఒకరు శిష్యులు చేసినట్లుగా యేసుక్రీస్తు నామములో సారా దెయ్యమును విడిచిపెట్టమని ఆజ్ఞాపించుట.

నేను ఎన్నడు మారను కనుక నా కొరకు ప్రార్ధించుట మానమని నా తండ్రి నా తల్లితో చెప్పెను. కాని ఆమె ఆయన మాట వినలేదు ఎందుకనగా నేను మారకపోవచ్చు కాని దేవుడు నన్ను మార్చుటకు సమర్ధుడని ఆమెకు తెలుసునని ఆమె చెప్పినది. నేను చలిలో పడిపోయి నట్లయితే, నేను గడ్డకట్ట కుండా ఉండాలని ఆలోచించి నా తల్లి నా కొరకు ఒక మెత్తని బొచ్చు ఉన్న కోటును కొని ఇచ్చినది. నేను కోటు యొక్క జేబులను చించి మరియు కోటు లోపలి పొరలో చుట్టూ·మద్యం సీసాలను పెట్టేదానిని. నా తల్లి నా ప్రక్క నిలిచినందుకు నేను చాలా సంతోషముగా ఉన్నాను. దేవుని వాక్యమును హత్తుకొని యున్నాను, అందరు చెప్పినప్పుడు, నేను భిన్నముగా ఉండగలగ లేకపోయినాను. నేను ఆమెను అవమానించినప్పటికీ, నేను ఆలాగున ఎందుకు చేశానో ఆమె అర్ధంచేసుకొనలేదు. ఆమె ఇంకనూ నాతో నిలిచినది. నేను ఒక కప్పు లేక గ్లాసును త్రాగడానికి పైకి ఎత్తినప్పుడు, నేను ఎంతగా వణికిపోయేదానినంటే, నేను దానిని ఒక చిన్న కుక్క వలె గతకవలసి వచ్చినది.

నేను మనశ్శాంతిని వెదుకుచూ నేను దానిని నమ్మనప్పటికీ క్యాథలిక్ గా మారినాను. నాకు సహాయము అవసరమని వారు నాకు చెప్పినారు. కాని క్రీస్తు యొద్దకు పంపలేదు. మొత్తం మీద, భూమిమీద నా తల్లి తప్ప ప్రతి ఒక్కరు నేను బ్రతుకుతానన్న ఆశ లేదని నన్ను విడిచిపెట్టినారు. నేను మునుపు ఎన్నడు ఉండని అత్యంత భయంకరమైన పరిస్థితిలో ఉన్నప్పుడు, నా తల్లి రక్షించబడిన వ్యక్తిగా, ప్రసంగవేదిక వెనుక బైబిల్‌కు జిప్‌ను తీస్తున్నట్లుగా నన్ను దర్శనములో చూచినది. ఐదుగురు భూసంబంధమైన

వైద్యులను నమ్ముటకు బదులుగా ఆమె దేవునిని నమ్మినది. ఎందుకనగా దేవుడు ఆమెకు దర్శనమును చూపించినాడు. తరువాత ఆ దర్శనము నెర వేరినది. నేను అత్యంత చెడ్డ పరిస్థితిలో ఉన్నప్పుడు, అంతమున, నేను ఆ ఆఖరి శ్వాస తీసుకొనుటకు నా కొరకు ఒక వైద్యుడు నా పడక కాళ్ళ వద్ద రాత్రంతయు వేచియున్నాడు. అచ్చట నిలబడియున్న వైద్యుని కంటే గొప్ప వైద్యుడు అచ్చట యున్నాడని నేను చాలా సంతోషముగా ఉన్నాను. నేను చనిపోవుట లేదు కాని ఆయన నామమును మహిమపరచుటకు జీవిస్తానని ఎరిగియున్నాను. యేసు “దొంగ దొంగతనమును హత్యను నాశనము చేయుటకు వచ్చును గాని మీకు జీవము కలుగుటకును. అది మరింత సమృద్ధిగా కలగియుండుటకును నేను వచ్చియున్నాను” అని చెప్పెను.

జీవితము అత్యంత చీకటిమయముగా ఉన్నప్పుడు, వెలుగు కిరణము కొరకు తడవులాడుచుండగా, ఇండియానా, హామ్మండ్ ప్రాంతంలోని కూటము గురించి కొంతమంది వ్యక్తులు నాతో చెప్పినారు. అచ్చట దేవుని ప్రవక్త, పరిశుద్ధుడైన విలియం బ్రెన్‌హామ్ రోగుల కొరకు ప్రార్థించుచున్నారు. అచ్చట కుంటివారు నడుచుచున్నారు, గ్రుడ్డివారు బాగవుచున్నారు. కాన్సర్ వ్యాధులు స్వస్థపరచబడుచున్నాయి. క్రీస్తునామములో అద్భుతములు జరుగు చున్నాయి. నేను ఈ మాటలను హత్తుకొన్నాను ఎందుకనగా ఈ ప్రజలు స్వస్థపరచబడగిలిగినట్లయితే, అప్పుడు నిశ్చయముగా నేను కూడా స్వస్థపరచ బడగలిగినట్లయితే, అప్పుడు నిశ్చయముగా నేను కూడా స్వస్థపరచబడగలను అని నేను తలంచినాను. నాకు కూటము గురించి చెప్పబడిన తరువాత మూడవ దినమున మేము కూటమునకు వెళ్ళినాము. 1952, జూలై 11న ఆ రోజు కూటము జరుగుచున్న సివిక్ సెంటర్‌కు నేను, నా తల్లి మరియు ఆమె స్నేహితురాలు వెళ్ళినాము. జనులు స్తుతించుట మరియు పాటలు పాడుటను నేను చూచినాను. వారు నిశ్చయముగా సంతోషముగా ఉన్నారని నేను తలంచినాను. వారు ఎలా ప్రవర్తించుచున్నారో చూచుటకు నేను ఇంకను నా కళ్ళ అద్దముల మూల నుండి చూచుచున్నాను. నాకు సహాయము లభించినట్లయితే, వారితో పాటు నేను వెళ్ళదామని నేను తలంచినాను తరువాత యేసుక్రీస్తును సేవించుటలో నిజమైన సంతోషము ఇచ్చట ఉన్నదని

నేను కనుగొన్నాను. వారు చాలా సంతోషముగా ఉన్న దాంట్లో ఆశ్చర్యము లేదు. మధ్యాహ్నకాల కూటము తరువాత మేము తిరిగి వచ్చినాము. నేను ఒక ప్రార్థనాకార్డు పొందినాను. వారు యేసుక్రీస్తు నిన్న నేడు నిరంతరము ఏకరీతిగా ఉన్నాడు అను దానిని ఎంతగా వారు నొక్కి వక్కాణించుచున్నారు అను కూటము యొక్క విషయమును నేను గుర్తుంచుకొనినాను. ఆధునిక వ్యక్తుల సంఘములో నేను పెంచబడినందున, స్వస్థతను గురించిన ఒక లేఖనము నాకు తెలియదు. దేవుడు విశ్వమును మరియు దాని యొక్క అద్భుతములను సృష్టించినట్లయితే, నా దేహమును బాగుచేయుట ఆయనకు ఒక చిన్నపని అని మాత్రమే నేను ఆలోచించినాను. నన్ను స్వస్థపరచుటకు, ఒక మార్గమును కనుగొనుట ఆయన చిత్తమేనా అని నేను దేవునిని అడిగి నాను నేను చెప్పినదంతా అదియే. "ఆయన గాయములను బట్టి మనము స్వస్థపరచబడుచున్నాము" అని బైబిల్ చెప్పుచున్నది అని నాకు తెలియదు. నేను ప్రార్థనాకార్డును పొందినాను. సహో.బ్రెన్‌హామ్ వచ్చినారు మరియు ప్రసంగించినారు. ప్రసంగ పరిచర్య తరువాత సహో.బ్రెన్‌హాం జె 25 నుండి జె 50 వరకు ప్రార్థనాకార్డులను పిలిచినారు. నాది వరుసలో మూడవది జె27. కావున ఈ దైవజనుని ముందు నేను నిలుపబడినట్లయితే, నేను స్వస్థపరచబడతానని ఎరిగి నేను వెళ్ళినాను. నేను వరుసలోనికి వచ్చి నప్పుడు, ఆయన నన్ను చీకటిలో చూచినాడని సహో.బ్రెన్‌హామ్ చెప్పినారు. "నీవు దేవుని ప్రవక్తను నమ్ముచున్నావా"? అని ఆయన అడిగినారు. నేను "అవును" అన్నాను. "దేవుడు నీ సమస్య ఏమిటో నాకు బయలుపరచి నట్లయితే, యేసు నిన్ను స్వస్థపరచినట్లయితే, నీ శేషజీవితకాలమంతయూ యేసును నీవు సేవించుదువా" అని సహో.బ్రెన్‌హామ్ అడిగినారు. నేను "అవును" అన్నాను. సహో. బ్రెన్‌హామ్ సభికులను వారి తలలు వంచమని చెప్పినారు. మరియు ఆయన తన హస్తమును నా తలపై ఉంచినారు. ప్రభువైన యేసుక్రీస్తు నామములో మద్యం దెయ్యమును నా జీవితము నుండి వెళ్ళిపొమ్మని గద్దించినారు. నేను వేదికను స్వతంత్రురాలిగా విడిచి పెట్టినాను. నా జీవితములో మొట్టమొదటిసారిగా నేను స్వేచ్ఛగా ఉన్నానని తెలుసుకొనుట చాలా అద్భుతకరమని నేను అనుభూతి చెందినాను.

కుమారుడు ఎవరినైతే స్వతంత్రులుగా చేసినాడో వారు నిశ్చయముగా స్వతంత్రులు. యేసుక్రీస్తు సెకన్ల వ్యవధిలో నా దేహమును స్వస్థపరచినాడు. నేను ప్రతి ఒక్కరికీ ఒక సమస్యగా ఉండియున్నాను. ఆయన పరిశుద్ధ నామము స్తుతింపబడునుగాక. నేను ఆ వేదికను విడిచిపెట్టిన తరువాత, నేను నా అంతట నేనే కూటమునకు హాజరయినాను. క్రీస్తులో నేను ఎంత సంతోషముగా ఉన్నాను. (ఎందుకనగా నా జీవితమంతా నేను కలిగియుండా లని ఆశించిన దానిని నేను ఇప్పుడు కలిగియున్నాను).

• ఒక స్త్రీ నా యొద్దకు వచ్చి, నా గురించి చింతిస్తున్నట్లు చెప్పినది. ఆమె నా గురించి చింతించవలసిన పనిలేదని ఎందుకనగా యేసు నా దేహమును బాగుచేశాడని నేను ఆమెకు చెప్పినాను. నేను బాగుగా ఉన్నాను. తన కుమార్తెకు నన్ను ఫోన్ చేయమని ఆమె నన్ను అడిగినది. ఆమె యొక్క సమస్య ఏమిటని నేను ఆమెను మూడుసార్లు అడిగినాను, ఆమె ధృవీకరించ బడిన మాదక ద్రవ్యాల బానిస అని ఆమె చెప్పినది. ఎఫ్.బి.ఐ.వారు ఆమెను కొన్ని నెలలుగా కనుగొనలేకపోయారు. కాని ఆమె ఇప్పుడు ఇంటికి వచ్చినది, ఆమె ఫ్రిడ్ ఆస్టేయిర్‌తో కలిసి నాట్యమాడే నాట్యకారిణి మరియు సహాయము అవసరమైయున్నది. మంచిది. ఆమె నాకు తన ఫోన్ నెంబరు ఇచ్చి ఆమెను కలెక్ట్ అని పిలువమనినది. నేను చేయవలసియున్నది ఎందుకనగా నేను ఒక మంచి ఉద్యోగమును ఇటీవల కోల్పోయినాను. జనులు ఆమెకు ఫోన్ చేయవద్దని నాకు చెప్పారు. నా తల్లి కూడా ఆమెకు ఫోన్ చేయవద్దని, మరలా కలిసిపోవద్దని చెప్పినది. మంచిది, ఆ రాత్రి స్వస్థతను పొందిన తరువాత, ఇండియానా, హామ్మండ్ ప్రాంతము నుండి ఇంటికి వెళ్ళు చున్నాము. మేము ఐస్‌క్రీమ్ లేక కాఫీ కొరకు ఆగినాము. (నేను ఏమి తిన్నానో నన్ను అడుగవద్దు ఎందుకంటే నాకు గుర్తులేదు నేను బాగా పులకించిపోయాను.)

ఆ రాత్రి నేను దేవుని యొద్దకు వచ్చాను. నేను రక్షించబడినానని నాకు చూపించమని ఆయనను అడిగినాను. ఎందుకనగా నేను స్వస్థపరచ బడినానని నాకు తెలుసు. ఆయనకు వ్యతిరేఖముగా చేసిన నా ప్రతి పాపమును క్షమించమని నేను దేవునిని అడిగినాను. ఎందుకనగా నేను

చింతిస్తున్నాను. నేను 10 నిమిషాలు వేచియున్నాను. నా పడక మీద అచ్చుట పరుండి, నా చేతులు చాపియున్నాను. నా ఆత్మ నా దేహమును విడిచిపెట్టినది, పైకప్పు వరకు వెళ్ళినది. నేను భయపడినాను, నేను నా తల్లిని పిలిచినాను, నేను రక్షించబడినానని ఆమె చెప్పినది. నేను చాలా సంతోషపడినాను. స్వస్థపరచబడి, రక్షించబడిన తరువాత మరుసటి ఉదయమున నేను లేచినాను, భుజించినాను. మరియు ఆ బాలికకు ఫోన్ చేయవలెనని నాలో ఒక బలమైన కోరిక కలుగుతున్నదని అమ్మకు చెప్పాను. నేను ఫోన్ యొద్దకు వెళ్ళినాను. ఈ బాలికతో 45 నిమిషముల పాటు మాట్లాడినాను. కూటమునకు వెళ్ళకుండా ఉండుటకు ఆమె ప్రతి సాకును చెప్పినది. అప్పుడు ఆమె నేను స్వస్థతపొందానని నాకు ఎలాగు తెలుసు అని నన్ను అడిగినది. మేము ప్రతిదానిని ప్రయత్నించామని కావున మనము యేసును ప్రయత్నిద్దామని నేను ఆమెతో చెప్పినాను. నేను స్వస్థపరచబడి, రక్షణపొంది, బాలికను కలుసుకొనిన తరువాత, మరుసటి దినమున నేను కూటమునకు వెళ్ళినాను. నా జీవితములో నేను ఆమెను మొట్టమొదటిసారిగా చూచినాను. ఆమెకు ప్రార్థనాకార్డు ఇవ్వబడినది. ఆమె సంఖ్య పిలువబడినది. నన్ను తనతోపాటు వరుస యొద్దకు రమ్మని ఆమె నన్ను అడిగినది. నేను వెళ్ళినాను. తను ఏమి చేయవలెనని ఆమె నన్ను అడిగినది. ప్రతి విషయమును మరచిపోయి, యేసును కేవలము నమ్మమని నేను ఆమెతో చెప్పినాను. నేను అప్పుడే రక్షించబడినాను. గత రాత్రే నేను స్వస్థత పొందినాను దాని గురించి ఏమిటో నాకు సమస్తము తెలిసినట్లుగా నేను ప్రవర్తించుచుండుట, ఊహించండి. ఆమె వరుసలో ఆఖరిగా ఉన్నది, సహో. బ్రెన్‌హామ్ ఆమె కొరకు ప్రార్థించినారు. యేసు ఆమెను స్వస్థపరచెను. దేవుని శక్తి మమ్ములను స్వతంత్రులను చేసినదని తెలుసుకొని మా బుగ్గల మీదుగా కన్నీళ్ళు కారుచుండగా, మేము ఒకరినొకరు చూచుకొన్నప్పుడు మేము ఇరువురుము ఎంతో సంతోషముగా ఉన్నాము. క్రీస్తును సేవించుట ఎంత అద్భుతకరము. ప్రభువు ఆశ్చర్యకరుడు, ప్రార్థించిన తరువాత యేసు నాకు ఒక మంచి ఉద్యోగమును ఇచ్చినాడు. నేను జీతము పెరుగుదలకై ప్రార్థిస్తాను. నేను అది కూడా పొందుకుంటాను, దేవునికి కష్టమైనది ఏదియు లేదు.

నేను స్వస్థపరచబడి, రక్షించబడిన ఒక వారము తరువాత, నేను కూటమునకు వెళ్ళినాను. (ఆ తరువాత కూటముల ముగింపు వరకు ప్రతి దినము నేను వెళ్ళినాను). మద్యమునకు బానిస అయిన ఒక వ్యక్తి మాతో వచ్చినాడు. నా తల్లి మరియు తండ్రి కూడా. సహో.బ్రెన్‌హాం ప్రసంగించిన తరువాత ఆయన ప్రార్ధనాకార్డులను పిలిచినారు. పిలుచుటకు చాలా ఎక్కువ మంది ఉన్నారు. కావున నేను నా తలవంచి ప్రార్థించినాను. నన్ను ఆయన స్వస్థపరచినట్లుగా మద్యమునకు బానిస ఐన వ్యక్తిని బాగుచేయమని నేను దేవుని అడిగినాను. నా తండ్రిని కూడా స్వస్థపరచి రక్షించమని అడిగినాను. సహో.బ్రెన్‌హాం చుట్టూ తిరిగి "అయ్యా పైన బాల్కనీలో ఉన్న బాలిక ఒక వారము క్రితం మీకు ఉన్న అదే సమస్య నుండి ఆమె స్వస్థత పొందినది, ఆమె మీ కొరకు ప్రార్థిస్తున్నది. ఆయన ఆమె తండ్రి. అతనిని నిలువబెట్టండి. నీవు నీ హస్తమును ఆయన తలపై ఉంచుము. అతని వినికిడిని మరియు రక్షణను అతనిని పొందుకునేలా చేయుము.

నేను ఎల్లప్పుడు మొదటిగా ప్రార్ధన చేసి అప్పుడు సహో. బ్రెన్‌హాము కూటములకు వెళ్ళుటకు సెలవులను అడుగుతాను. నేను వెళ్ళిన ప్రతిసారి నేను సహాయము పొందుకొనుటను నేను కనుగొనినాను. నేను వెళ్ళగలిగిన కూటములన్నింటికీ నేను వెళ్ళగలిగినందుకు నేను భాగ్యవంతురాలినని భావించుచున్నాను. దేవునికి నిజముగా వందనములు చెల్లించుచున్నాను. దేవుడు నా జీవితముపై చిరునవ్వులను చిందించినాడు. నాతో మరియు తల్లితో కలిసి నా తండ్రి ఆదివారపు బడికి వెళ్ళుట ప్రారంభించినాడు. నేను క్రీస్తులో నిజముగా నూతన జీవితమును కలిగియున్నాను. 2వ కొరింథీ 5:17, "కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి, పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను".

నన్ను ఒక విషయము చెప్పుటకు అనుమతి ఇవ్వండి 1952, జూలై **11** ఆ రాత్రి నుండి నేను ఎన్నడును మద్యమును ఆశించలేదు. ప్రభువు పొగత్రాగే అలవాటును కూడా తీసివేసినాడు. కావున నేను ఇప్పుడు చెరసాల లకు వెళ్ళి క్రీస్తు కొరకు ఆత్మలను గెలుచుటకు ప్రయత్నించుచున్నాను. మురికివాడలకు కూడా వెళ్ళుతున్నాను. నేను చిన్న సంఘములకు. పెద్ద

సంఘములకు, క్రీస్తు కొరకు నేను సాక్ష్యమియ్యగలిగిన ఏ చోటకైనా నేను వెళ్ళుచున్నాను. ఎందుకనగా ఆయన నా కొరకు ఎంతో చేసినాడు. నేను ఎన్నడును ఆయనకు చాలనంత ధన్యవాదములను అర్పించలేను. "నా మాటలను విని, నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు నిత్య జీవము గలవాడు వాడు తీర్పులోనికి రాక మరణములో నుండి జీవములో నికి దాటియున్నాడని" బైబిల్ చెప్పుచున్నది.

నేను పాత వ్యక్తిగా యుండియున్నట్లయితే, నేను ఇప్పుడు చేయుచున్న ట్లుగా జనులకు నేను సాక్ష్యమివ్వలేను. ఎందుకనగా నేను సిగ్గుపడేదానిని కాని నేను నేనుగా ఇకలేను. నేను క్రీస్తులో ఉన్నాను. యేసు "నేను జీవించు చున్నాను. కావున మీరును జీవింతురు" అని చెప్పెను. ఆమె పొరుగు ప్రాంతములో హేళన చేయబడినప్పటికీ, నన్ను వదిలివేయమని క్రైస్తవురాలైన తల్లిని బట్టి నేను చాలా సంతోషముగా ఉన్నాను. కాని ఇప్పుడు మా ఇల్లు ఒక సంతోషకరమైన స్థలము. "నేను చెరలోనున్న వారిని విడిపించుటకై వచ్చానని" యేసు చెప్పినందులకు నేను చాలా సంతోషముగా ఉన్నాను. ఆయనకు నా పట్ల ఉన్న దయ మరియు ప్రేమను బట్టి నేను నిజముగా దేవునికి కృతజ్ఞతలను అర్పించుచున్నాను. దేవుడు నా తల్లి ప్రార్థనలను వినినాడు, నా యధార్ధ హృదయమును చూచినాడు, స్వేచ్ఛగా ఉండాలని కోరుకొనుట, ఆయన ప్రవక్తయైన పరిశుద్ధుడైన విలియం బ్రెన్‌హామును ఇండియానా, హామ్మండ్‌నకు, నా జీవితములోనికి క్రీస్తును తీసుకొని వచ్చుటకు పంపినాడు. నేను నిజముగా సహో. బ్రెన్‌హాము పట్ల అత్యంత గొప్ప క్రైస్తవ గౌరవమును మరియు ప్రేమను కలిగియున్నాను. నిజముగా ఆయన దేవుని నిజమైన ప్రవక్త. యేసు నన్ను చూచి, అర్ధముచేసుకొని, నేను స్వతంత్రురాలిని అవ్వవలెనని నేను కోరుకొనుట ఎరిగినందుకు నేను చాలా సంతోషముగా ఉన్నాను. ఆయన నామము స్తుతింపబడును గాక.

S. దానియేల్ సంపత్ కుమార్
డోర్ నెం: 147, తిరునిలై కాలని,
విచూర్ పోస్ట్, చెన్నై-600103




*for books contact :*

**S.DANIEL SAMPATH KUMAR**

*No. 147, Thirunilai colony ,*
*vichoor post , chennai - 600 103*
*E-Mail : sdanielsampathkumar@gmail.com*
*Website : danielendtimebooksministry.org*
*Phone No :* 99419 74213 , 96001 71260